


జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కోసం
వరంగల్
మంగళవారం 29 అక్టోబర్ 2024
పేజీలు :8
హన్మకొండ-భూపాలపల్లి-ములుగు-మహబూబాబాద్-జనగాం

# హాట్ టాపిక్‌గా కేసీఆర్ మౌనం

- ఉద్యమ సమయం నుంచి కూడా కేసీఆర్ ఎక్కువగా మీడియాలో కనిపించేందుకు ఇష్టపడరు.
- పార్టీ క్యాడర్‌కు బలమైన సందేశం ఇవ్వాలనుకుంటే..జోష్ నింపాలనుకుంటే సమయం, సందర్భం చూసి మాట్లాడుతారు.
- సరైన సమయం చూసి ఎంటర్ అవుతారు
- ఇలా దాదాపు రెండు దశాబ్దాలుగా ఆయన మౌనంగా ఉన్నా వార్తే?
- నోరు తెరిచినా వార్తే అనేలా సాగాయి తెలంగాణా పాలిటిక్స్
- పదేళ్ల అధికారం తర్వాత ప్రతిపక్షంగా బిఆర్ ఎస్ మారిన తర్వాత నుండి కేసీఆర్ సైలెంట్ అయిపోయారు



హైదరాబాద్

రాజకీయ వ్యూహాల్లో కేసీఆర్ మౌనం ఓ హాట్ టాపిక్. ఉద్యమ సమయం నుంచి కూడా కేసీఆర్ ఎక్కువగా మీడియాలో కనిపించేందుకు ఇష్టపడరు. సందర్భం వచ్చినప్పుడు..తాను మాట్లాడక తప్పదనుకున్నప్పుడు మాత్రమే ఆయన మీడియా ముందుకు వస్తారు. పార్టీ క్యాడర్‌కు బలమైన సందేశం ఇవ్వాలనుకుంటే..జోష్ నింపాలనుకుంటే సమయం, సందర్భం చూసి మాట్లాడుతారు. సరైన సమయం చూసి ఎంటర్ అవుతారు. ఇలా దాదాపు రెండు దశాబ్దాలుగా ఆయన మౌనంగా ఉన్నా వార్తే? నోరు తెరిచినా వార్తే అనేలా సాగాయి తెలంగాణా పాలిటిక్స్. పదేళ్ల - మిగతా3లో



## తెలంగాణను ఆయిల్ పామ్ హబ్‌గా మారుస్తాం

- ఆయిల్ పామ్ సాగుకు 31 జిల్లాల్లో అనుమతులు ఉన్నాయి
- ఆయిల్ ఫెడ్‌తో పాటు 14 ప్రైవేట్ కంపెనీలకు ఆయిల్ పామ్ సాగు విస్తరణ బాధ్యతలు
- తక్కువ ఎత్తు కురచ ఆకు ఎక్కువ దిగుబడులు ఇచ్చే ఆయిల్ పామ్ మొక్కల రకాల కోసం మలేషియాలో వెతికాం
- రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక వ్యాఖ్యలు

భద్రాద్రి కొత్తగూడెం

మలేషియా పర్యటనపై తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక వ్యాఖ్యలు చేశారు. మలేషియాలో ఆయిల్ పామ్ సాగు సాంకేతిక పద్ధతులు ప్రాసెసింగ్ ప్లాంట్స్...రిఫైనరీ ప్లాంట్స్ పరిశీలించినట్లు వివరించారు. మలేషియా - మిగతా3లో

## జాతీయ స్థాయి ఉత్తమ మండల సమాఖ్యగా ఎల్కతుర్తి

**తెలంగాణ నుండి మొదటిసారి ఎంపిక**

**మండల సమైక్య పాలకవర్గం, ఏపీఎం, సిబ్బందిని అభినందించిన కలెక్టర్**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల సమాఖ్య ప్రతిభ చూపింది. జాతీయ స్థాయి ఎస్ హెచ్ జీ – 2024 కు ఎంపికైంది. హైదరాబాద్ లో నవంబర్ 22న జరిగే జాతీయ స్థాయి సదస్సులో ఎల్కతుర్తి మండల సమాఖ్య అధ్యక్షురాలు ఆర్ స్వర్ణలత ఈ అవార్డును అందుకోనున్నారు. భారతదేశంలో అత్యుత్తమ పనితీరు కనబరిచిన (ఎస్ హె జీ) సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళా సమాఖ్య ల నుండి (ఏపీ ఎంఏఎస్) ఆంధ్రప్రదేశ్ మహిళా అభివృద్ధి సంస్థ, ఎస్బీఐ, ఎఫ్ డబ్ల్యూ డబ్ల్యూ బీ, ఎనేబుల్ నెట్‌వర్క్, ప్రధాన్, డీజీఆర్వీ జర్మన్ సంస్థలు సంయుక్తంగా మూడేళ్లుగా ఏటా జాతీయ స్థాయిలో నామినేషన్లు స్వీకరించి, బహుమతులు అందిస్తున్నాయి.



## తెలంగాణను ఆయిల్ పామ్ హబ్‌గా మారుస్తాం

-మొదటిపేజీ తరువాయి



ఆయిల్ పామ్, వ్యవసాయ శాఖ మంత్రులను కలిశామని అన్నారు. ఇవాళ( భద్రాద్రి కొత్తగూడెం) జిల్లాలో మంత్రి తుమ్మల పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మీడియాతో మాట్లాడుతూ....తెలంగాణ మలేషియా మధ్య వ్యాపార వాణిజ్య అవకాశాలపై చర్చించినట్లు తెలిపారు.

**ఆయిల్ పామ్ సాగుకు 31 జిల్లాల్లో అనుమతులు ...**

తెలంగాణలో ఆయిల్ పామ్ సాగుకు 31 జిల్లాల్లో అనుమతులు ఉన్నాయని తెలిపారు. ఆయిల్ ఫెడ్‌తో పాటు 14 ప్రైవేట్ కంపెనీలకు ఆయిల్ పామ్ సాగు విస్తరణ బాధ్యతలు అప్పగిస్తున్నట్లు ప్రకటించారు. తక్కువ ఎత్తు కురచ ఆకు ఎక్కువ దిగుబడులు ఇచ్చే ఆయిల్ పామ్ మొక్కల రకాల కోసం మలేషియాలో వెతికామని అన్నారు. ఆయిల్ పామ్‌లో అంతర పంటలుగా కోకో, వక్క, జాజికాయ, మిరియం సాగు చేయొచ్చని తెలిపారు. ఆయిల్ పామ్‌లో అంతర పంటలకు సబ్సిడీ ఇస్తామని అన్నారు. భారతదేశం ప్రతి ఏడాది లక్ష కోట్లు పైగా విలువైన వంట నూనెలు దిగుమతి చేసుకుంటుందని తెలిపారు. దేశవ్యాప్తంగా 70 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేస్తే దిగుమతులు అవసరం లేదని అన్నారు. మలేషియాలో ఆయిల్ పామ్ సాగులో తెలుసుకున్న అంశాలు ఇక్కడ రైతులకు వివరిస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు.

**దిగుమతి సుంకం పెంపుతో...**

మరోవైపు.. దిగుమతి సుంకం పెంపుతో పామాయిల్ పండించే రైతులకు లబ్ధి చేకూరనుంది. ప్రస్తుతం టన్ను ఆయిల్ పామ్ గెలల ధర రూ.14,392గా ఉండగా.. అది టన్నుకు రూ.1,500 నుంచి రూ.1,700 వరకు అదనంగా పెరిగే అవకాశం ఉందని, వెరసి మొత్తంగా ఒక్కో ఆయిల్ పామ్ గెల ధర రూ.16,500గా పెరిగే అవకాశం ఉందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.

**పామాయిల్ సాగు విరివిగా చేపట్టాలి..**

తెలంగాణలో ప్రస్తుతం 44,400 ఎకరాల పామ్ ఆయిల్ తోటల నుంచి 2.80 లక్షల టన్నుల ఆయిల్‌పామ్ గెలలు దిగుబడి వస్తుందని తుమ్మల తెలిపారు. కేంద్రం తీసుకున్న తాజా నిర్ణయంతో తెలంగాణలో పామాయిల్ సాగును పెద్ద ఎత్తున చేపట్టడానికి అవకాశాలు మరింత మెరుగుపడ్డాయని వివరించారు. రైతులు పామాయిల్ సాగు విరివిగా చేపట్టాలని తుమ్మల పిలుపునిచ్చారు. కాగా ముడి పామాయిల్ దిగుమతిపై సుంకం ఎత్తివేయడంతో ఆయిల్ పామ్ గెలల ధర తగ్గడంతో రైతుల్లో నిరాశ నెలకొందని, ఈ పంట సాగు చేయాలనుకున్నవారిపై ప్రతికూల ప్రభావం చూపిందని అన్నారు. ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులకు అధిక ధరలు అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు, దిగుమతి చేసుకుంటున్న ముడి పామాయిల్‌పై సుంకాన్ని పెంచాలని ఆ లేఖలో కోరారు. అదేవిధంగా ఇటీవల రాష్ట్రానికి వచ్చిన కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌తోనూ తుమ్మల ప్రత్యేకంగా మాట్లాడారు. స్పందించిన కేంద్రం తాజాగా సుంకాన్ని పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది.

## ఒక్కటైన శ్రీనివాసులు...

**కరీంనగర్ :** శ్రీనివాస్ పేరుగల వారంతా ఏకతాటిపైకి వచ్చారు. కరీంనగర్ కు చెందిన వుట్కూరి శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో మిత్రబృందంగా ఏర్పడ్డారు. శ్రీనివాస్ పేరుతో పదిమందితో వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి ఆ పేరు గల వారిని అందులో చేర్చారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని 4800 మంది శ్రీనివాసులు అయ్యారు.మూడు వాట్సాప్ గ్రూప్ లు ఏర్పాటు చేసి మానవ సేవే మాధవ సేవగా భావిస్తు సామాజిక సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. తెలంగాణ శ్రీనివాసుల సేవా సమితి (టిఎస్ఎస్ఎస్) రిజిస్టర్ చేసి ఏడాది పూర్తైన సందర్భంగా కరీంనగర్ లోని టిటిడి కళ్యాణ మండపంలో రక్తదాన శిబిరం నిర్వహించారు.తలసేమియా బాధితుల కోసం వందమంది రక్తదానం చేశారు. ఎస్పీ స్థాయిలో ఉన్న కరీంనగర్ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రక్తదానం శిబిరాన్ని ప్రారంభించగా వందమంది శ్రీనివాసులు రక్తదానం చేశారు. రక్త ధానమే కాకుండా భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రకటించారు.శ్రీనివాస్ పేరు గలవారు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 4800 మంది ఉన్నట్లు గుర్తించారు. ఏపీ తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల్లో 12 వేల మంది శ్రీనివాసులు ఉన్నట్లు భావిస్తున్నారు. వారందరినీ టిఎస్ఎస్ఎస్ లోకి చేర్పించి రెండు తెలుగు రాష్ట్రాల్లో సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టాలని నిర్ణయించారు. శ్రీనివాస్ పేరు గల వారు పేదరికంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి అనారోగ్యంతో బాధపడుతున్న వారికి చేయూత అందించాలని, అదేవిధంగా సాటి మనిషికి సహాయపడే కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించారు.శ్రీనివాస్ పేరు గలవారు వివిధ రంగాల్లో ఉన్నారు. డాక్టర్లు ఇంజనీర్లు, ఉద్యోగులు, వ్యాపారులు,దినసరి కూలీలు, బిల్డర్లు, కాంట్రాక్టర్లు ఇలా శ్రీనివాస్ నామధేయం గల వారందరిని టిఎస్ఎస్ఎస్ గొడుగు కిందకు తెచ్చేందుకు వుట్కూరి శ్రీనివాసరెడ్డి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు సమావేశానికి హాజరైన శ్రీనివాసులు. రాబోయే రోజుల్లో పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం చేయడం, పేదలను ఆదుకోవడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.మొదటి వార్షికోత్సవం సందర్భంగా 3000 మందితో సమావేశం నిర్వహించిన శ్రీనివాసులు వచ్చే ఏడాది వరకు 10000 మంది శ్రీనివాసులతో సమావేశం కావాలని లక్ష్యంగా పెట్టుకున్నామని నిర్వాహకులు శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఆచార్య దైవజ్ఞ శ్రీనివాస్ కాళేశ్వరం గారి ఆలోచనకు అనుగుణంగా శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో శ్రీనివాస్ నామదేయులు ఒక్క వేదిక పైకి రావడం గొప్ప విషయమన్నారు పిటిసి ప్రిన్సిపల్ శ్రీనివాస్. దీనిని ముందుకు తీసుకుపోవడానికి మన ఆరోగ్యం మన చేతులో అనే నినాదంతో చిరుధాన్యాలను ఆహారం తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకుందామన్నారు.

## పండ్ల దుకాణం పై దూసుకెళ్లిన కారు..

## తప్పిన పెను ప్రమాదం

**నల్గొండ :** నేరేడుచర్ల లోని ప్రధాన చౌరస్తాలో ఆదివారం రాత్రి మిర్యాలగూడ నుండి వస్తున్న బొలెరో వాహనం అతివేగంగా వస్తు ప్రధాన కూడలి వద్ద ఏర్పాటు చేసుకున్న పండ్ల దుకాణంపై కి దూసుకు వెళ్ళింది. ఈ ఘటనలో పండ్ల దుకాణం వద్ద నలుగురికి గాయాలయ్యాయి. వారిని హుటాహుటిన 108 లో ఆసుపత్రికి తరలించారు. పొనుగోడుకు చెందినదిగా అనుమానిస్తున్న వాహనం ప్రధాన కూడలి వద్ద జనసంచారం రద్దీగా ఉన్న సమయంలో వేగంగా రావడం.. పండ్ల దుకాణం పైకి దూసుకు వెళ్లడం..

# హాట్ టాపిక్‌గా కేసీఆర్ మౌనం

-మొదటిపేజీ తరువాయి

అధికారం తర్వాత ప్రతిపక్షంగా బిఆర్ ఎస్ మారిన తర్వాత నుండి కేసీఆర్ సైలెంట్ అయిపోయారు.పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కొంత హడావుడి చేసినా? ఆ తర్వాత మళ్లీ మౌనం దాల్చారు. రాష్ట్రంలో ఇప్పుడు ఎన్నో ఇష్యూస్ ఉన్నాయి. రైతు రుణమాఫీ పూర్తిస్థాయిలో కాలేదని బీఆర్ఎస్సే ఆరోపిస్తోంది. పైగా నాలుగు వేల పెన్షన్ అమలులోకి రాలేదు. హైడ్రా, మూసీ గొడవ అయితే రెగ్యులర్ అయిపోయింది. మరి ఇన్ని ఇష్యూస్ ఉన్నా కేసీఆర్ రియాక్ట్ కాకపోవ డానికి కారణం ఏంటన్న ది హాట్ టాపిక్గా మారింది. అధికార పార్టీకి టైమ్ఇస్తున్నారా..? సమయం కోసం ఎదురు చూస్తు న్నారా..? కేసీఆర్మౌనం ఎందుకంటూ అధికార కాంగ్రెస్లో.. ఇటు బీఆర్ఎస్ క్యాడర్, లీడర్లలో చర్చ జరుగుతోంది. పార్లమెంట్ ఎన్నికల తర్వాత..కేటీఆర్, హరీశ్రావే పార్టీని ముందుండి నడిపిస్తున్నారు. ప్రతీ రోజు పబ్లిక్లో ఉంటున్నారు. కానీ కేసీఆర్ మాత్రం ఒక్క మాట కూడా మాట్లాడటం లేదు. ప్రెస్ నోట్ కూడా రిలీజ్ చేయడం లేదు. దీంతో కేసీఆర్ ప్రజాక్షేత్రంలోకి ఎప్పుడు వస్తారన్నది ఆసక్తి రేపుతోంది. ప్రతిపక్ష నేత కేసీఆర్ ఫాంహౌస్ లోనే పడుకుంటున్నారని అధికార పార్టీ విమర్శలు చేస్తున్నా మౌనమే ఆయన సమాధానమవుతుంది. లేటెస్ట్ గా మంత్రి పొంగులేని శ్రీనివాస్ రెడ్డి బ్లాస్టింగ్ న్యూస్ ఉంటుందని.. దీపావళి లోపు ఏదో సంచలనం జరగబోతుందన్నట్లుగా స్టేట్మెంట్ ఇచ్చారు.దీనిపై కేటీఆర్ స్పందించారే తప్ప..కేసీఆర్ మౌనం వీడటం లేదు. ఎమ్మెల్యేల వలస నుంచి ఇప్పుడు పొంగులేటి వ్యాఖ్యల వరకు అధికార పార్టీ బీఆర్ఎస్ను ఇరకాటంలో పెట్టాలని ప్రయత్నం చేస్తున్నా..కేసీఆర్ ఎందుకు మాట్లాడటం లేదన్న చర్చ గులాబీ పార్టీలోనూ జరుగుతోంది. అయితే వచ్చే ఎన్నికల వరకు బీఆర్ఎస్ను నడిపించేది కేటీఆర్, హరీశ్ రావు ఇద్దరేనా అన్న డిస్కషన్ వస్తోంది. కేటీఆర్, హరీశ్రావుకే గులాబీ దళపతి పార్టీ బాధ్యతలు అప్పగించారని..వాళ్లే అంతా చూసుకుంటారన్న టాక్ వినిపిస్తోంది. తప్పదు అనుకున్నప్పుడు మాత్రమే కేసీఆర్ ప్రజాక్షేత్రంలోకి వస్తారని ఓ చర్చ జరుగుతోందిమరోవైపు కేసీఆర్ మౌనం వెనక ఉన్న కారణాలపై పొలిటికల్ ఎనలిస్టులు ఎన్నో రకాలు విశ్లేషిస్తున్నారు. కొందరు బీఆర్ఎస్ నేతలు అయితే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏడాది సమయం ఇవ్వాలని గులాబీ బాస్ భావిస్తున్నట్లు చెబుతున్నారు. అందుకే రాష్ట్రంలో ఎన్నో ఇష్యూస్ ఉన్నా విపక్ష నేతగా ఉన్న కేసీఆర్ సైలెంట్గానే ఉంటున్నారని చెప్పుకొస్తున్నారు. గడువు ఇవ్వకుండా ప్రభుత్వ వైఫల్యాలను విమర్శిస్తే ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళ్తాయని భావిస్తున్నారట కేసీఆర్.మీడియా ముందు కనిపించకపోయినా ఫాంహౌస్ నుంచే పార్టీ నేతల ద్వారానే రాజకీయాలను నడిపిస్తున్నారు కేసీఆర్. సీఎం రేవంత్ రెడ్డి సహా నేతలంతా కేసీఆర్ టార్గెట్గా రెచ్చగొట్టేలా విమర్శలు చేస్తున్నా కాంగ్రెస్ నేతల ట్రాప్లో పడటం లేదు గులాబీ దళపతి. అయితే మరో మూడు నెలల్లో సార్ ఫీల్డ్‌లోకి దిగుతారని చర్చించుకుంటున్నారు బీఆర్ఎస్ లీడర్లు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై డిసెంబర్ 7నాటికి ఏడాది పూర్తికానుంది. ఆ తర్వాతే కేసీఆర్ ప్రజా ఉద్యమాలకు మొదలుపెడుతారని అంటున్నారు.ఓ వైపు ప్రభుత్వ తీరుపై పోరాటం చేస్తూనే.. పార్టీ నిర్మాణంపై దృష్టి పెట్టే వ్యూహరచన చేస్తున్నారట కేసీఆర్. బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం ఏప్రిల్ 27వరకు సభ్యత్వ నమోదు, పార్టీ కమిటీల నియామకాన్ని పూర్తి చేసి..ఇక ప్రభుత్వ వైఫల్యాలపై కార్యక్రమాలు చేపట్టాలని భావిస్తున్నారట. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తయినా అమలు చేయని హామీలపై భారీ సభ నిర్వహించాలని కూడా గులాబీ పార్టీ భావిస్తున్నట్లు సమాచారం. సెంటిమెంట్లకు అత్యంత ప్రాధాన్యతను ఇచ్చే కేసీఆర్ పీడ దినాలు అయిపోయాక సంక్రాంతి తర్వాత..ప్రజాక్షేత్రంలోకి దిగాలని నిర్ణయించుకున్నారట.

## తాత్కాలిక గెస్ట్ ఉపాధ్యాయుల కొరకు వాక్-ఇన్-ఇంటర్వ్యూలు




హనుమకొండ జిల్లా ప్రతినిధి: అక్టోబర్ 28, ప్రజా జ్యోతి.

తిరుమల తిరుపతి దేవస్థానముల ఆధ్వర్యంలో నిర్వహింపబడుచున్న శ్రీ వేంకటేశ్వర బధిరుల ఉన్నత పాఠశాల, వరంగల్ నందు సెకండరీ గ్రేడ్ టీచర్స్-3 లను "గెస్ట్ ఉపాధ్యాయులుగా" కేవలము తాత్కాలిక ప్రాతిపదికన ప్రత్యామ్నాయ ఏర్పాటుగా మాత్రమే ఈ విద్యా సంవత్సరములో (2024 -2025) నియమించుటకు వాక్-ఇన్-ఇంటర్వ్యూలు" నిర్వహిస్తున్నామని ప్రిన్సిపల్ లక్ష్మీనరసమ్మ తెలిపారు. వారు తెలిపిన వివరాలు ప్రకారం

1.బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్, తెలంగాణ జారీ చేసిన ఇంటర్మీడియట్ సర్టిఫికేట్ మరియు డిప్లొమా ఇన్ స్పెషల్ ఎడ్యుకేషన్ ఇన్ హియరింగ్ హ్యాండిక్యాప్డ్ గుర్తింపు పొందిన సంస్థ జారీ చేసిన సర్టిఫికేట్ తప్పని సరి కలిగి ఉండాలి.

2.టెట్ అర్హత ఉండాలి. దీనికి తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలకు చెందిన ఆసక్తి కలిగిన అభ్యర్థులు, ప్రభుత్వ ఉత్తర్వులలోని నిబంధనల మేరకు విద్యార్హతలు కలిగి ఉండి, వయస్సు, నివాసము, కులము, ప్రావీణ్యము, ధ్రువీకరణ పత్రముల ఒరిజినల్ సర్టిఫికేట్స్ లతో పాటు, రెండు సెట్ల జిరాక్సు కాపీలతో ఈ క్రింద తెలిపిన స్థలము, తేదీ సమయానికి హాజరు కాగలరని కోరడమైనది. డిఈడి (హెచ్.ఐ) వారికి ప్రాధాన్యత ఉంటుంది. శ్రీ వేంకటేశ్వర బధిరుల ఉన్నత పాఠశాల, ప్రగతి నగర్, ఎన్ఐటి పెట్రోల్ పంపు దగ్గర, హన్మకొండ, వరంగల్ - 506004. సమయము: ఉదయం 10.00 గంటల నుండి.ఖాళీల సంఖ్య, అర్హతల వివరములు శ్రీ వేంకటేశ్వర బధిరుల ఉన్నత పాఠశాల ప్రగతి నగర్, ఎన్ ఐ టి పెట్రోల్ పంపు దగ్గర, హన్మకొండ- 506004 నుండి పొందగలరు. 9440739423, 0870-2459374 ఫోన్ నెంబర్లను సంప్రదించగలరని తెలిపారు.

## తెలంగాణ దశాబ్ది సంపద వనాన్ని పరిశీలించిన కలెక్టర్ ప్రావీణ్య



హనుమకొండ జిల్లా ప్రతినిధి: అక్టోబర్ 28, ప్రజా జ్యోతి.

తెలంగాణ దశాబ్ది సంపద వనంలో పెంచుతున్న మొక్కల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ శివారులో ఉన్న తెలంగాణ దశాబ్ది సంపద వనాన్ని కలెక్టర్ పరిశీలించారు. తెలంగాణ దశాబ్ది సంపద వన కేంద్రంలో ఎన్ని మొక్కలను పెంచుతున్నారనే వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మొక్కలకు అందిస్తున్న నీటి సౌకర్యాన్ని గురించిన వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ మొక్కలకు సరిపోను నీళ్లను అందించే సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ నాగ పద్మజ, తహసీల్దార్ సదానందం, ఎంపీడీవో అనిల్ కుమార్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాద, దోపిడీదారులకు కొమ్ముకాస్తున్న బిజెపి సర్కార్

-ఎర్రజెండాతోనే శ్రామిక వర్గాల సంక్షేమం

-సామాజిక న్యాయం సాధ్యం




గార్ల, అక్టోబర్ 28(ప్రజా జ్యోతి)

కేంద్రంలోని బిజెపి సర్కార్ మతోన్మాదాన్ని పెంచి పోషిస్తూ, పెత్తందారులు, దోపిడీదారులకు కొమ్ముకాస్తున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి బి.విజయ సారధి అన్నారు. గార్ల మండల సీపీఐ కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఎర్రజెండాతోనే శ్రామిక రాజ్యం, సామాజిక న్యాయం సాధ్యపడుతుం దని స్పష్టం చేశారు. స్వాతంత్ర్య ఉద్యమంలో ఎర్రజెండా సత్తా చాటగా, రాష్ట్రంలో తెలంగాణ సాయుధ పోరాటంతో నిజాం నవాబును ఎదిరించిన ఘనత దక్కించుకున్నట్లు తెలిపారు. ముఖ్యంగా దేశంలో పెట్టుబడుదారులైన అంబానీ, అదానీలకు కొమ్ముకాస్తూ దేశ సంపదను కట్టబెడుతుండగా, చైతన్యంతోనే కేంద్రంలోని ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని కోరారు. అయితే స్వాతంత్ర ఉద్యమంలో మతోన్మాద శక్తులు ఎలాంటి పోరాటం చేయలేదని, బిజెపి, ఆర్ఎస్ఎస్ పాల్గొన్న దాఖలాలు లేవని, దేశాన్ని కులాలు, మతాలు, ప్రాంతాల పేరిట విభజిస్తూ లబ్ధి పొందుతోందని విమర్శించారు. పార్లమెంటులో మెజారిటీ స్థానాలు లేనప్పటికీ చంద్రబాబు, నితీష్ కుమార్ మద్దతుతో రాజ్యమేలుతుండగా, ఎన్నికల ప్రక్రియ పూర్తికాకముందే 400 స్థానాలు దాటుతున్నట్లు ప్రకటించిన నరేంద్ర మోడీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో . గార్ల మాజీ వైస్ ఎంపీపీ కట్టే బోయిన శ్రీనువాస్ మండల కార్యదర్శి జంపాల వెంకన్న అర్. రమేష్ ఎల్ .భీముడు కోటేశ్వరి ఎస్. రమేష్ శివ డి వీరన్న ఇ.వెంకన్న డిం జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు



గార్ల, అక్టోబర్ 28(ప్రజా జ్యోతి)

పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ మరియు గృహ నిర్మాణ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను గార్ల మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండా వెంకట్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రావూరి వెంకటరామయ్య,సూరపురెడ్డి వెంకటరెడ్డి తో కలిసి కేకును కట్ చేసి , బాణాసంచా కాల్చి,స్వీట్స్ పంపిణీ చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలే ఆయన బలంగా విశ్వసనీయతే ఆయన ఆయుధంగా బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తూ ప్రజల అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతున్న ప్రజా నాయకుడు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అని వారన్నారు అనంతరం స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో డాక్టర్ హనుమంతరావు తో కలిసి రోగులకు బ్రెడ్డు పండ్లు పంపిణీ చేశారు. ఈ జన్మదినం వేడుకలలో మండల కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాక అధ్యక్షులు తాళ్లపల్లి కృష్ణా గౌడ్ మాజీ ఎంపీపీ మాలోత్ వెంకట్ లాల్ మాజీ జడ్పిటిసి శ్రీమతి జాటోత్ ఝాన్సీ లక్ష్మి జాతీయ శ్రీ శక్తి అవార్డు గ్రహీత శంషాద్ బేగం, బానోత్ హాతిరాం నాయక్, సొసైటీ డైరెక్టర్ ఆదేపు వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ బాదావత్ రవి నాయక్, రావూరి మోహన్ రెడ్డి,దీకొండ రాము యూత్ కాంగ్రెస్ జిల్లానాయకులు షేక్ యాకూబ్ పాషా ఎర్రగడ్డ శ్రీనివాస్ భాస్కర్ , సర్వేశ్,పసుపులేటి వెంకటేష్ మహిళా కాంగ్రెస్ నాయకులు భానోత్ శారద, కళావతి సోషల్ మీడియా నాయకులు గుడిచుట్టు నవీన్, పిల్లలమర్రి వీరస్వామి ,అబ్బల్, మారేడు రమేష్ ,కత్తి బాలరాజు, కోలా రుత్విక్, నయీమ్, అఖిల్, రాము, అనిల్, మరియు యూత్ కాంగ్రెస్ మహిళా కాంగ్రెస్ నాయకులు ఈ జన్మదినం వేడుకలలో పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రాలు నాణ్యత గల సేవలందించాలి

– జిల్లా కలెక్టర్ ప్రావీణ్య..

హనుమకొండ జిల్లా ప్రతినిధి: అక్టోబర్ 28, ప్రజా జ్యోతి.



ఆరోగ్య కేంద్రాలలో కనీస ప్రమాణాలను పాటించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో జాతీయ నాణ్యత ప్రమాణాల కల్పన పై ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మెడికల్ ఆఫీసర్లు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మెడికల్ ఆఫీసర్లు, బస్తీ దవాఖానా మెడికల్ ఆఫీసర్లు, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ మెడికల్ ఆఫీసర్లతో కలెక్టర్ సమీక్షా మరియు శిక్షణ సమావేశాన్ని నిర్వహించారు. ఇప్పటికే జిల్లాలో రెండు పట్టణ ఆరోగ్య కేంద్రాలు, ఐదు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు జాతీయ నాణ్యత ప్రమాణాలు గుర్తింపు లభించాయి. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రాలలో ఇలాంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో తాగునీటి సౌకర్యంతో పాటు విద్యుత్, భవనాల మరమ్మతు పనులు, టాయిలెట్స్, తదితర వసతుల కల్పనకు ఈ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలోని 2 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 2 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 3 బస్తీ దవాఖానాలలో, 10 ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లు, సిహెచ్ సి కమలాపూర్ లను ఈ సర్టిఫికేషన్ కోసం అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. లలితాదేవి, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ విజయ్ కుమార్, టీఎస్ఎంఐడీసి అధికారులు రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి ఉత్తమ మండల సమాఖ్యగా ఎల్కతుర్తి

- తెలంగాణ నుండి మొదటిసారి ఎంపిక
- మండల సమైక్య పాలకవర్గం, ఏపీఎం, సిబ్బందిని అభినందించిన కలెక్టర్

ఎల్కతుర్తి, అక్టోబర్28(ప్రజా జ్యోతి):

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల సమాఖ్య ప్రతిభ చూపింది. జాతీయ స్థాయి ఎస్ హెచ్ జీ -2024 కు ఎంపికైంది. హైదరాబాద్ లో నవంబర్ 22న జరిగే జాతీయ స్థాయి సదస్సులో ఎల్కతుర్తి మండల సమాఖ్య అధ్యక్షురాలు ఆర్ స్వర్ణలత ఈ అవార్డును అందుకోనున్నారు. భారతదేశంలో అత్యుత్తమ పనితీరు కనబరిచిన (ఎస్ హె జీ) సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళా సమాఖ్య ల నుండి (ఏపీ ఎంఏఎస్) ఆంధ్రప్రదేశ్ మహిళా అభివృద్ధి సంస్థ, ఎస్బీఐ, ఎఫ్ డబ్ల్యూ డబ్ల్యూ బీ, ఎనేబుల్ నెట్‌వర్క్, ప్రధాన్, డీజీఆర్వీ జర్మన్ సంస్థలు సంయుక్తంగా మూడేళ్లుగా ఏటా జాతీయ స్థాయిలో నామినేషన్లు స్వీకరించి, బహుమతులు అందిస్తున్నాయి. సమాఖ్య పనితీరు, అందిస్తున్న సేవలు, వనరులు, ఆస్తుల నిర్వహణ, వాటి నాణ్యత, సమావేశాలు, హాజరు, రుణాల స్వీకరణ, చెల్లింపులు, పొదుపు, సభ్యుల పనితీరు, స్వయం సమృద్ధి సాధనలో సాధించిన లక్ష్యాలను ప్రామాణికంగా తీసుకుని ఎంపిక చేస్తున్నాయి. ఆగస్టు లో మొదటి విడత, ఈ నెల 9న రెండో విడత నామినేషన్లు స్వీకరించాయి. దేశవ్యాప్తంగా 200 సమాఖ్యల నుండి




నామినేషన్లు వచ్చాయి. ఈ మేరకు ఎల్కతుర్తి ఉత్తమ సమాఖ్యగా ఎంపికైందని, హైదరాబాద్ లో నవంబర్ 22న జరిగే జాతీయ స్థాయి సదస్సులో అవార్డును అందించనున్నట్లు ఏపీఎం రవీందర్ తెలిపారు. సమాఖ్య పరిధిలో 942 సంఘాలున్నాయని, 10422 మంది సభ్యులున్నట్లు తెలిపారు. ఉత్తమ అవార్డుకు ఎంపికవడంపై మండల సమాఖ్య పాలకవర్గం, ఏపీఎం రవీందర్, వీవోఏలు, సిబ్బంది, సంఘ సభ్యులను కలెక్టర్ ప్రావీణ్య, జిల్లా ప్రాజెక్టు అధికారి నాగపద్మజ, ఏపీడీ సుధీర్ అభినందించారు.

# కళాక్షేత్రంలో కళాకారుల విగ్రహాలను ఏర్పాటు చేయాలి

- విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ
- విద్యార్థి నాయకులు అరెస్టు..
- హనుమకొండ బాలసముద్రంలో ఉద్రిక్త పరిస్థితులు

హన్మకొండ, అక్టోబర్28(ప్రజా జ్యోతి):





హనుమకొండ జిల్లా బాలసముద్రంలో ప్రభుత్వం సుమారు 100 కోట్లతో నిర్మించిన కళాక్షేత్రంలో తెలంగాణ కోసం పాటలు పాడి,కళారూపాలను ప్రదర్శించి,తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక సాధనలో పాలుపంచుకున్నటువంటి కళాకారుల విగ్రహాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు సోమవారం తెలంగాణ స్టూడెంట్ ఫ్రంట్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా టిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కన్నం సునిల్, ఎస్ఐఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు దూడపాక నరేష్ మాట్లాడుతూ తెలంగాణ కళా రూపాలను జానపదాలు, ఒగ్గు కథ, బుర్రకథ లాంటి కళారూపాలతో మన తెలంగాణ గొప్పతనాన్ని భారతదేశ వ్యాప్తంగా చాటిచెప్పి, పద్మశ్రీ అవార్డు సాధించినటువంటి కళాకారుల విగ్రహాలను కళాక్షేత్రం లోపల ఏర్పాటు చేయాలని, గత మూడు నెలలుగా ఉద్యమిస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేని విద్యార్థి సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. కళలకు సంబంధంలేని, కళాకారులతో సంబంధం లేనటువంటి వ్యక్తుల పేర్లు, అదేవిధంగా వారి విగ్రహాలను కళాక్షేత్రంలో ఏర్పాటు చేయడం అనేది తెలంగాణ కళలను,కళాకారులను అవమానించడమేనని విద్యార్థులు ఆరోపించారు.కాబట్టి వెంటనే కళాక్షేత్రంలో కళాకారుల విగ్రహాలను ఏర్పాటు చేసి కళాకారుల యొక్క గొప్పతనాన్ని వాళ్ళ ప్రతిభను భవిష్యత్ తరాలకు తెలియపరిచే విధంగా, కళాక్షేత్రంలో కళాకారుల యొక్క విగ్రహాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా హన్మకొండలోని చౌరస్తా నుండి బాలసముద్రం కళాక్షేత్రం వరకు జరిగిన భారీ ర్యాలీలో విద్యార్థులు వందలాదిగా పాల్గొని విజయవంతం చేశారు. కళాక్షేత్రం వద్ద పోలీసులకు విద్యార్థులకు మధ్య తోపులాట జరగడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దింతో విద్యార్థి నాయకులను పోలీసులు అరెస్టు చేసి సుబేదారి పోలీస్ స్టేషన్ తరలించారు.తెలంగాణకు సంబంధించినటువంటి గద్దర్, చుక్క సత్తయ్య, మిద్దె రాములు, చిందు ఎల్లమ్మ, సాయి చందు, బెల్లి లలిత, నేరెళ్ళ వేణుమాధవ్, వరంగల్ శంకరన్న, సారంగపాణి మరియు గుస్సాడీ నృత్యంలో ప్రతిభను కనబరిచి పద్మశ్రీ అవార్డు సాధించినటువంటి కనకరాజు వంటి వారి విగ్రహాలను కళాక్షేత్రంలో ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళాకారులను,కళాకారుల యొక్క గొప్పతనాన్ని అవమానించే విధంగా, చిన్న చూపు ఇదే చూసే విధంగా ప్రవర్తిస్తే మాత్రం భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కళాకారులను, కవులను, మేధావులను విద్యార్థులందరినీ ఏకం చేసి కళాక్షేత్రంలో కళాకారుల విగ్రహాలు పెట్టేంత వరకు ఉద్యమం చేస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సౌత్ ఇండియా స్టూడెంట్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు దూడపాక నరేష్ మరియు తెలంగాణ స్టూడెంట్ ఫెడరేషన్ అదేవిధంగా విద్యార్థి సంఘాల నాయకులు ఠాగూర్,మణితేజ, కుమార్, కలాం,నదీంపాషా, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

-అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి.
- జిల్లా కలెక్టర్ ప్రావీణ్య.





హనుమకొండ జిల్లా ప్రతినిధి: అక్టోబర్ 28, ప్రజా జ్యోతి.

అంగన్వాడీ కేంద్రాలలో అందిస్తున్న సేవలను బాలింతలు, గర్భిణులు సద్వినియోగం చేసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం మల్లక్ పల్లి లోని అంగన్వాడీ 1, 2 కేంద్రాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.

ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాలలో పూర్వ ప్రాథమిక విద్యనభ్యసిస్తున్న చిన్నారులు వివరాలు, గర్భిణులు, బాలింతలకు అందిస్తున్న సేవలను ఐసిడిఎస్ అధికారులు, అంగన్వాడీ టీచర్లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు భోజనాన్ని పరిశీలించారు. అంగన్వాడి కేంద్రాలలో పూర్వ ప్రాథమిక విద్యలో భాగంగా నేర్చుకున్న అంశాలను చిన్నారులు చెప్పగా కలెక్టర్ అభినందనలు తెలిపారు. బాలింతలు గర్భిణులతో కలెక్టర్ మాట్లాడారు.

కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో రోజువారి కార్యక్రమాలను గురించి చిన్నారుల తల్లిదండ్రులకు అంగన్వాడీ టీచర్లు వివరించాలని అన్నారు. అంగన్వాడి కేంద్రంలో ఏవైనా ఇబ్బందులు ఉంటే తెలియజేయాలన్నారు. జిల్లా సంక్షేమ అధికారి జయంతి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో చిన్నారుల సంఖ్య పెంచాలని, పూర్వ ప్రాథమిక పాఠశాల కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ విశ్వజ, పోషణ అభియాన్ డిసి సుమలత, సూపర్వైజర్లు ఝాన్సీ,స్వరూప, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# మద్యంతాగి వాహనాలు నడిపిన వారికి జలుశిక్ష

నర్సంపేట:ప్రజాజ్యోతి

నర్సంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం తాగి వాహనాలు నడుపుతూ ఇటీవల పోలీసు వారి వాహన తనిఖీలో పట్టుబడగ నర్సంపేట కోర్టులో హాజరుపరచగా నర్సంపేట సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కొత్త లక్ష్మీనారాయణ, ఒక్కొక్కరికి 3 రోజుల జైలు శిక్ష మరియు 1000/- రూపాయలు జరిమాన విధించడం జరిగింది. నర్సంపేట పట్టణ ప్రజలకు పోలీసు వారి విన్నపం మద్యం సేవించి వాహనాలు నడపరాదు. ఒకవేళ వాహనాలు నడిపితే వారిపై కఠినమైన చర్యలు తీసుకోబడును, వారి డ్రైవింగ్ లైసెన్స్ రద్దు కొరకు ఆర్టీవో సిఫారసు చేయబడును తెలియజేశారు.

# సిబ్బందిపై దాడి చేయడం హేయమైన చర్య

- బిల్లు చెల్లించకపోయిన మానవత దృక్పంతో వైద్యం అందించాం
- బిపి, శ్వాసకోస ఇబ్బందులతోనే రోగి మృతి
- రోగి బంధువుల దాడిపై పోలీసులకు ఫిర్యాదు
- మీడియాతో ఏకశిలా హాస్పిటల్స్ జనరల్ మేనేజర్ శ్రీదేవి



హన్మకొండ, అక్టోబర్28(ప్రజా జ్యోతి):

ఏకశిలా హాస్పిటల్ సెక్యూరిటీ సిబ్బందిపై దాడి హేయమైన చర్య అని హాస్పటల్ జనరల్ మేనేజర్ శ్రీదేవి అన్నారు. ఏకశిలా హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీదేవి మాట్లాడుతూ వరంగల్ కరీమాబాద్ ప్రాంతానికి చెందిన టి. అశోక్ అనే వ్యక్తి గత కొంతకాలంగా శ్వాసకొస ఇబ్బందులతో పాటు బిపి సమస్యలతో బాధపడుతు హనుమకొండ లోని ఏకశిలా హాస్పిటల్ లో 27 రోజుల క్రితం అడ్మిట్ అయ్యాడు. వారు డబ్బులు చెల్లించకపోయినప్పటికీ మానవతా దృక్పథంతో వైద్యం అందించడంతో శ్వాసకొస, బిపి ఇబ్బందులు తగ్గి మామూలు స్థాయికి చేరుకున్నాడు. మళ్లీ తిరిగి శ్వాసకొస ఇబ్బందులు ఏర్పడి బీపీ సమస్యలతో ఆరోగ్యం పూర్తిగా క్షీణించి మృతి చెందాడు ఈ విషయాన్ని రోగి బంధువులకు వివరించినప్పటికీ హాస్పిటల్స్ పై ఆరోపణలు చేస్తూ శవంతో హాస్పిటల్ ముందు నిరసన చేయడంతో పాటు హాస్పటల్ సెక్యూరిటీ సిబ్బంది పై దురుసుగా ప్రవర్తించి వారిపై దాడి చేశారని ఆమె తెలిపారు. ఈ సంఘటనపై హన్మకొండ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని బాధ్యులపై చర్యలు తీసుకుంటామని వారు హామీ ఇచ్చారని తెలిపారు.

## పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంఈఓ కాలేరు యాదగిరి



కేసముద్రం, అక్టోబర్ 28(ప్రజాజ్యోతి):

కేసముద్రం మండల విద్యాధికారి కాలేరు యాదగిరి సోమవారం బేరువాడ ప్రాథమికోన్నత పాఠశాల,ఎంపీపీఎస్ వాక్య తండ, నర్సింహులగూడెం లను ఆకస్మిక తనిఖీ చేశారు.ఉదయం 9 గంటలకు ప్రాథమిక కొన్నత పాఠశాలకు బేరువాడకు ప్రార్థనకు హాజరైనారు. అన్ని తరగతులను తెలుగు ఇంగ్లీష్ మ్యాథమెటిక్స్ సబ్జెక్టులను పరిశీలించడం జరిగినది. తరువాత ఉపాధ్యాయులచే సమావేశం ఏర్పాటు చేసి వారికి ఎన్ఎఎస్, ఎఫ్ 1, ఎఫ్ 2, ఎస్ ఏ 1 పరీక్ష పత్రాలను పరిశీలించడం జరిగినది. విద్యార్థుల హాజరు శాతం మెరుగుపరచవలనని తెలియజేశారు.

# రైతులకు సేవలు అందించడంలో రాజీలేదు

- రైతులు దళారులను నమ్మి మోసపోవద్దనే కొనుగోలు కేంద్రాల ఏర్పాటు
- ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చేశాం
- సన్న వడ్లకు 500 బోనస్ కలిపి చెల్లింపు
- అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సుధీర్



ఎల్కతుర్తి, అక్టోబర్28(ప్రజా జ్యోతి):

రైతులకు నాణ్యమైన సేవలు అందించడంలో రాజీలేదు అని హనుమకొండ జిల్లా అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సుధీర్ అన్నారు. సోమవారం మండలంలోని కేశపూర్, దండేపల్లి, సూరారం, ఎల్కతుర్తి గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవానికి హనుమకొండ జిల్లా అడిషనల్ ప్రాజెక్ట డైరెక్టర్ సుధీర్ హాజరై కొనుగోలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సుధీర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటుగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు. కొనుగోలు కేంద్రం నిర్వహించే ఐకేపీ సభ్యులకు కావాల్సిన సౌకర్యాలు కల్పించామని అన్నారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా సన్న వడ్లకు 500 బోనస్ కలిపి ఇవ్వనున్నట్లు తెలిపారు. సన్న వడ్లు దొడ్డు, వడ్లు వేరువేరుగా కొనుగోలు చేసేందుకు సభ్యులకు శిక్షణ ఇచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి, ఏపీఎం రవీందర్, అగ్రికల్చర్ ఏవో రాజ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు సంతాజి, సింగల్ విండో డైరెక్టర్ ముప్పు మహేందర్, రైతులు, వివిధ గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో అక్రమంగా బహుళ అంతస్థుల నిర్మాణాలు

-కూల్చివేయాలన్న ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకులు.



వెంకటాపురం అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి) :

ములుగు జిల్లా వెంకటాపురం మండలం సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ అతిథి గృహం ఆవరణలో ఆదివాసి సంక్షేమ పరిషత్ సంఘం మండల ఉపాధ్యక్షుడు తాటి.రాంబాబు అధ్యక్షతన అత్యవసర సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్సిక.సతీష్ పాల్గొని మాట్లాడుతూ..5వ షెడ్యూల్డ్ ప్రాంతంలో వలస వచ్చిన గిరిజనేతరులు యదేచ్ఛగా బహుళ అంతస్తులు నిర్మాణాలు పుట్టగొడుగుల వలె పుట్టుకొస్తున్న వలస గిరిజనేతరులు షాపింగ్ కాంప్లెక్స్ లు కడుతున్న గిరిజనేతరులకు ఉన్నతాధికారుల అండదండలు పుష్కలంగా ఉండటంతో ఆదివాసులకు అందవలసిన హక్కులు, చట్టాలు,అభివృద్ధి ఫలాలను అందని ద్రాక్షగా మింగేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఏజెన్సీ ప్రాంతంలో 1/70 చట్టానికి విరుద్ధంగా గిరిజనేతరులకు అక్రమ బహుళ అంతస్తుల నిర్మాణాలకు గ్రామపంచాయతీ,మండల ప్రజా పరిషత్ అధికారులు ఎలా అనుమతులు జారీ చేస్తున్నారని ప్రశ్నించారు. ప్రభుత్వ భూములను కబ్జా చేసి 1/70(డి) ప్రకారం అక్రమ వ్యాపార దుకాణాలు,కాంప్లెక్స్, బహుళ అంతస్తుల నిర్మాణాలను నిరోధించే అధికారం ఉన్నప్పటికీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.అక్రమ నిర్మాణ గురించి రెవిన్యూ అధికారులు, గ్రామపంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఎటువంటి మార్పు లేనందున జిల్లా పాలనా అధికారి దృష్టికి తీసుకెళ్తామని ఆయన అన్నారు.అక్రమంగా బహుళ అంతస్తులు నిర్మించిన గిరిజనేతరులపై ఎల్.టి.ఆర్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తాటి. రాంబాబు,బొగ్గుల.పాపయ్య, సున్నం.గోపాల్,పూనెం. సూర్యం,తదితరులు పాల్గొన్నారు.

# గుడుంబా స్థావరాలు పై అధికారులుదాడులు

వెంకటాపురం అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి) :

ములుగు జిల్లా వెంకటాపురం మండలం పోలీసులు,ఎక్సైజ్ అధికారులు మండల వ్యాప్తంగా గుడుంబా స్థావరాలు పై దాడులు చేసి నాటు సారా తయారీని అరికడుతున్నా ఏదో ఒక మూలన అక్రమ వ్యాపారులు అధికారుల కళ్ళు కప్పి వాళ్లకు తెలిసిన పద్ధతిలో నాటు సారాను తయారు చేస్తున్నారు.సోమవారం ఎక్సైజ్ అధికారులు ఉప్పెడు వీరాపురం గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామాలలోని పంట పొలాల వద్ద భూమిలో తవ్విపెట్టిన నాలుగు డ్రమ్ములను గుర్తించి గుడుంబా తయారు చేయడానికి సిద్ధంగా ఉన్న వందల లీటర్ల బెల్లం పానకంను పారబోసి డ్రమ్ములను ధ్వంసం చేయడం జరిగింది.వీరాపురం గ్రామంలో సోదాలు చేసి ఒక కిరాణా షాపులో గుడుంబా ప్యాకెట్లను పట్టుకొని వాటిని అమ్ముతున్న నిర్వాహకులను తాసిల్దారు ఎదుట హాజరు పరచడం జరిగింది.పట్టుకున్న గుడుంబా ప్యాకెట్లను సీజ్ చేసి బైండవర్ చేసినట్లు తహసిల్దారు లక్ష్మీ రాజయ్య పత్రికలకు తెలియజేశారు.



# కాఫెడ్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు నాయకత్వ లక్షణాలపై అవగాహన

వాజేడు, ప్రజాజ్యోతి:

మండలంలోని పేరూరు గ్రామంలోగల ఆశ్రమ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు వ్యక్తిత్వం, నాయకత్వ లక్షణాలపై కాఫెడ్ స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సును సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ప్రధానోపాధ్యాయుడు వి.నారాయణ పాల్గొని మాట్లాడుతూ పిల్లల హక్కులు గురించి, పిల్లల పార్లమెంట్ యొక్క ఉపయోగాల గురించి తెలియచేసారు. అనంతరం సంస్థ వాజేడు మండల కోఆర్డినేటర్ జి.కామేష్ మాట్లాడుతూ విద్యార్థులందరూ మంచిగా చదువుకొని జ్ఞానం పెంచుకోవాలని, విద్యార్థులు పార్లమెంట్ లో ఉన్న పదవుల ద్వారా మీలో నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని, కష్టపడి చదువుకుంటేనే పెద్దయ్యాక మంచి ఉద్యోగాలలో స్థిరపడతారని పిల్లలకు తెలిపారు. ఈ కార్యక్రమానికి కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ వెంకటాపురం మండల కోఆర్డినేటర్ జి.హనుమంత్, యానిమేటర్ లు కీసరి ప్రసాద్, పొడెం స్వరూప, సిహెచ్ భాస్కర్, సిహెచ్.రమాదేవి, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




## ఎడిఎంఎస్ నూతన బైక్ షోరూంను ప్రారంభించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి, అక్టోబర్ 28 ( ప్రజాజ్యోతి ) :-

మండల కేంద్రంలోని శ్రీ గిరి మోటార్స్ ఎ డి ఎం ఎస్ ఇ బైక్స్ స్టేషన్ ఘనపూర్ బ్రాంచ్ నూతన బైక్ షోరూంను మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ఎక్కువ మంది ప్రజలు 'ఇ' బైక్‌ల పట్ల ఆకర్షితులవుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. ఇంధనం మరియు నిర్వహణ ఖర్చులను తగ్గించి పర్యావరణానికి ఇది ఎంతో దోహదపడుతుందని అన్నారు. 'ఇ' వాహనాలను ప్రోత్సహించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో చొరవ చూపి, ప్రోత్సహిస్తుందని వెల్లడించారు. అనంతరం %ూణమీా వ ఎఱనివం% ఎ డి ఎం ఎస్ షోరూం నిర్వాహకులను ఎమ్మెల్యే శ్రీహరి అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్ పర్సన్ జూలూకుంట్ల లావణ్య రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు జూలూకుంట్ల శిరీష్ రెడ్డి సీనియర్ నాయకుడు చింత కుంట్ల నరేందర్ రెడ్డి, రైస్ మిలర్స్ అసోసియేషన్ బెలిదే వెంకన్న, ముదిరాజ్ నాయకులు బూర్ల శంకర్, పోశాల కృష్ణ, బెల్లెపు వెంకటస్వామి, శ్రీరాములు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి

మరిపెడ,అక్టోబర్28 (ప్రజా జ్యోతి)

యువతలో మాదక ద్రవ్యాల వినియోగం-నష్టాలు గురించి మరిపెడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన ఆచార్యులు వి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. యువత మాదక ద్రవ్యాలకి, చెడు అలవాట్లకు బానిసై జీవితాన్ని నిర్వీర్యం చేసుకుంటున్నారని , భవిష్యత్ నాశనమై పోతుందని, దేశ ప్రగతికి మాదక ద్రవ్య రహిత సమాజం చాలా అవసరమని అన్నారు. సరదాకు అలవాటు చేసుకునే మాదక ద్రవ్యాల వల్ల ఆరోగ్యం పాడైపోతుందని విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా వుండాలని, ఎవరైనా వినియోగిస్తుంటే లెక్చరర్స్ చెప్పాలని, విద్యార్థులపై తల్లిదండ్రుల నిఘా చాలాఅవసరమని జి రమేష్,జ%శీ%తు శాస్త్ర ఉపన్యాసకులు అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు, కళాశాల సిబ్బంది చేత మాదక ద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు.కళాశాలలో ప్రహరీ క్లబ్ ఏర్పాటుచేసి,పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, విద్యార్థినీ,విద్యార్థులు, కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



## బస్సు సర్వీసుని పునఃప్రారంభించిన ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు,

– దళిత సంఘ నాయకుడు మారపల్లి సుధాకర్



శాయంపేట అక్టోబర్ 28 ప్రజా జ్యోతి :

శాయంపేట మీదుగా వరంగల్ కు బస్సు సర్వీసు వెళ్లేందుకు ప్రత్యేక దృష్టి సారించి ప్రజల కోరిక మేరకు, ప్రజలు పనుల నిమిత్తం వరంగల్ కి వెళ్లే ప్రయాణంలో ఎదుర్కొంటున్న సమస్యలని గుర్తించి, బస్సు సర్వీసు ని పునఃప్రారంభించినందుకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ కి దళిత సంఘ నాయకుడు మారేపల్లి సుధాకర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వరంగల్ కి వెళ్లాలంటే, మందారిపేట మీదుగా వెళ్లేందుకు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి పలుమార్లు పేపర్ ప్రకటనలు ఇవ్వడం జరిగిందని గుర్తు చేసారు. ఈ బస్సు సర్వీసు కి సంబంధిత విషయాలు ఎమ్మెల్యే దృష్టికి తెలిపిన మండల కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులకి, ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకి కృతజ్ఞతలు తెలిపారు. బస్సు సర్వీసు ప్రారంభించినందుకు మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.

## డిఎ, పిఆర్సి మరియు పెండింగ్ బిల్లులు తక్షణం పరిష్కరించాలి.



కేసముద్రం, అక్టోబర్ 28(ప్రజాజ్యోతి):

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం టిపియుఎస్ రాష్ట్రశాఖ పిలుపు మేరకు సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల లో తహసీల్దారు లకు వినతి పత్రం సమర్పణ కార్యక్రమం కలదు.ఈ కార్యక్రమం లో భాగంగా కేసముద్రం మండల తపస్ శాఖ టిపియుఎస్ ఆధ్వర్యం లో కేసముద్రం మండల తహసీల్దార్ కార్యాలయం లో ఆర్ ఐ బాబుకి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తపస్ మానుకోట ఉపాధ్యక్షులు వోమ సంతోష్ , కేసముద్రం మండల శాఖ అధ్యక్షలు మండల రాజు, ప్రధాన కార్యదర్శి శ్రీశైలం ఉపాధ్యాయులు వెలమలభాస్కర్ రావు , నర్సయ్య లు పాల్గొన్నారు.

## పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కడియం



స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి, అక్టోబర్ 28 ( ప్రజాజ్యోతి ) :-

తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని సోమవారం బంజారాహిల్స్ మినిస్టర్ క్వార్టర్స్ లోని వారి నివాసంలో మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి పుష్పగుచ్చం అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సంక్షేమానికి శ్రమిస్తున్న మీరు ఆయురారోగ్యాలతో, నిండు నూరేళ్లు ప్రజలకు సేవలందించాలని మనస్ఫూర్తిగా భగవంతుడిని కోరుకుంటున్నానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకటరావు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య తదితరులు ఉన్నారు.

## ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనలో వేగం పెంచండి

- బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే
- టిపిఎస్ లతో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనపై సమీక్ష





వరంగల్ సిటీ, అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి):

ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిశీలనలో వేగం పెంచాలని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిశీలన పురోగతిపై సోమవారం ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో పట్టణ ప్రణాళిక విభాగ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిశీలనపై ప్రత్యేక శ్రద్ధ వహించి నిర్దేశించిన రోజు వారి లక్ష్యాలకు అనుగుణంగా ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిశీలన జరగాలని టి పి ఎస్ లు వారి పరిధి లోని వార్డు అధికారులకు ఆయా వార్డుల వారిగా విభజన చేసి దరఖాస్తులను అందజేసి రోజు వారీ దరఖాస్తుల పరిశీలన లక్ష్యాలను చేరుకునేలా చూడాలని కమిషనర్ టి పి ఎస్ లను ఆదేశించారు. ఇట్టి కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, ఎస్ఈలు ప్రవీణ్ చంద్ర, రాజయ్య, సి ఎం హెచ్ ఓ డా. రాజిరెడ్డి, హెచ్ ఓ రమేష్ బయలజిస్ట్ మాధవ రెడ్డి, డి ఎఫ్ ఓ శంకర్ లింగం, ఇన్చార్జి సి పి రవీంద్ర, డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, ఎం హెచ్ ఓ డా.రాజేష్ తదితరులు పాల్గొన్నారు .

# 'నరకాసుర వధ' ను దిగ్విజయం చేయండి

- అక్టోబర్ 30న ఉర్సు గుట్ట వద్ద నిర్వహణ
- ఉత్సవ విజయవంతానికిదాతలు ముందుకు రావాలి
- నరకాసుర వధ తిలకించిన తర్వాతనే దీపావళి నోములు జరుపుకొనుట శుభప్రదం
- ఉత్సవ అధ్యక్షులు మరుపల్ల రవి



వరంగల్ సిటీ, అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి)

నరకాసుర వధ ను తిలకించిన తర్వాతనే దీపావళి నోములు, పూజలు పండుగ జరుపుకొనుట శుభప్రదమని మన వేద పండితులు తెలియజేశారని నరకాసుర ఉత్సవ కమిటీ అధ్యక్షులు మరుపల్ల రవి అన్నారు. సోమవారం నగరంలోని కరీమాబాద్ బీరన్న దేవాలయంలో నరకాసుర వధ ఉత్సవ నిర్వహణపై మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్టోబర్ 30వ తేదీన బుధవారం సాయంత్రం 8 గంటలకు ఉర్సు గుట్ట వద్ద కుడా మైదానంలో అత్యంత వైభవంగా నరకాసుర వధ ఉత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత 22 సం.లుగా నరకాసుర వధ కార్యక్రమాన్ని నగరంలోని వధాన్యులైన దాతల సహకారంతో ఎన్ని ఆటంకాలు ఎదురైనా నిర్విరామంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రధానంగా ప్రాచీన సంఘటనలను నేటి తరానికి తెలియజేయాలనే సంకల్పంతో ఇట్టి దైవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఇంకా దాతలు ముందుకు వచ్చి సహకరించాలని ఈ సందర్భంగా కోరారు. 58 అడుగుల నరకాసుర విగ్రహాన్ని అత్యంత శక్తివంతమైన బాణాసంచాతో దహనం చేయుటకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. కార్యక్రమానికి విశిష్ఠ అతిథిగా రాష్ట్ర అటవీ, పర్యావరణ మరియు దేవాదాయ ధర్మాదాయ శాఖ మాత్యులు కొండా సురేఖ మురళీధర్ రావు హాజరవుతున్నట్లు తెలిపారు. ప్రత్యేక అతిధులుగా మేయర్ గుండు సుధారాణి, శాసనమండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, ఎంపీ కడియం కావ్య, భద్రకాళి శేషు అయ్యగారు మరియు వరంగల్ కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, నగర కమిషనర్, పోలీస్ కమిషనర్, ఇతర జిల్లా ముఖ్య ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరవుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రజలను రంజింప చేయడానికి సాంస్కృతిక, జానపద నృత్య ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున ప్రజలు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని నరకాసుర వధను తిలకించి కార్యక్రమాన్ని దిగ్విజయం చేయవలసిందిగా కోరారు. ఈ సమావేశంలో



ఉత్సవ ప్రధాన కార్యదర్శి శతపతి శ్యామలరావు, కోశాధికారి కనుకుంట్ల రవి, ఉపాధ్యక్షులు ఆవునూరి రామ్మూర్తి, ప్రచార కార్యదర్శి మరుపల్ల గౌతమ్, ఆర్గనైజర్స్ దూడ కొమురెల్లి, కుండె రాజు, గౌడ రాము, కార్యవర్గ సభ్యులు అన్న కుమారస్వామి, మరుపల్ల శివ, తౌటం నరసింహ, కొమ్మురాజు, దాసరి రాజు పాల్గొన్నారు.

# ముఖ్యఅతిథిగా హాజరైన డిసిపి రవీందర్





నర్సంపేట/ప్రజాజ్యోతి

పోలీస్ అమరవీరులసంస్మరణ దినోత్సవాన్నిపూరస్కరించుకొని నర్సంపేట డివిజన్ పోలీసు శాఖ ఆధ్వర్యంలోనేడుసిటిజన్ క్లబ్ లో రక్తదానశిబిరం ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిసిపి రవీందర్ హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా డిసిపి రవీందర్ మాట్లాడుతూ. పోలీస్ అమరవీరులను స్మరించుకొని నర్సంపేట డివిజన్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం హర్షనీయమని పేర్కొన్నారు.రక్తదానంచేసిన పోలీస్ సిబ్బంది,యువకులు,స్వచ్ఛంద సంస్థలకు అభినందనలు తెలిపారు. అనంతరం రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఏ.సి.పి కిరణ్ కుమార్ టౌన్ సి.ఐ రమణమూర్తి, సీఐలు,చంద్రమోహన్,సాయిరాం, ఎస్.ఐ లు రవికుమార్, మహేందర్,రాజేష్ వెంకటేశ్వర్లు, రఘుపతి, డివిజన్ పోలీసులుసిబ్బంది,



స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు, పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి ప్రొఫైల్ యుడైస్ ప్లస్ లో పూర్తి చేయాలి

**– జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ స్టాటిస్టికల్ కో ఆర్డినేటర్ శ్రీకాంత్ రెడ్డి**

**స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి, అక్టోబర్ 28 ( ప్రజాజ్యోతి ) :-**

మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల స్టేషన్ ఘనపూర్, ప్రాథమిక పాఠశాల చాగల్, జిల్లా ఉన్నత పాఠశాల చాగల్ అలాగే తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాలను సోమవారం జనగాం జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ స్టాటిస్టికల్ కోఆర్డినేటర్ శ్రీకాంత్ రెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి యుడైస్ ప్లస్ లో ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులది జనరల్ ప్రొఫైల్ ఎడ్యుకేషన్ ప్రొఫైల్ ను త్వరితగతిన పూర్తి చేయాలని అలాగే ఫేస్ రికగ్నైజేషన్ యాప్ 100% ప్రతి రోజు పూర్తి చేయాలని, విద్యార్థిని విద్యార్థుల అటెండెన్స్ ప్రతిరోజు ఉదయం 10:30 లోపు జిల్లా విద్యాశాఖకు పంపియాలని, దీనిపై గౌరవ జిల్లా కలెక్టర్ ప్రతిరోజు మానిటరింగ్ చేయడం జరుగుతుంది కావున ఉపాధ్యాయులు సకాలంలో అటెండెన్స్ పంపించాలని కోరారు. అలాగే విద్యార్థిని విద్యార్థులకు అపార్ కార్డులు జనరేట్ చేయడం ఉంటుందని, కావున ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థుల



ఆధార్ కార్డు మరియు విద్యార్థి నమోదు రిజిస్టర్లు వివరాలు ఒకేలా ఉండేలా చూసుకొవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సదా మోహన్, సోమనారాయణ, రామకృష్ణ , కృత మూర్తి ఎం ఆర్ సి సిబ్బంది గిరి, సునీత, లవన్, జ్యోతి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీరైతు భరోసాపథకం అమలుచేయడంలో రాష్ట్రప్రభుత్వం విఫలం

**– బిజెపిపార్టీమండల ప్రధానకార్యదర్శి గుర్రపునాగరాజుగౌడ్**

**టేకుమట్లఅక్టోబర్28 ప్రజాజ్యోతిన్యూస్**



రైతుభరోసారుణమాఫీరైతులనుఆదుకోవడంలోరాష్ట్రప్రభుత్వంపూర్తిగావిఫలంఅయిందనిబిజెపిమండలప్రధానకార్యదర్శిగుర్రపునాగరాజుగౌడ్ఆగ్రహంవ్యక్తంచేశారు.రాష్ట్రముఖ్యమంత్రిరేవంత్‌రెడ్డివ్యవసాయశామంత్రితుమ్మలనాగేశ్వరరావురైతులకుక్షమాపణ చెప్పాలనిరైతులకు ఎలక్షన్ ముందుఆరుగ్యారెంటీపథకాలనుముందుపెట్టుకొనిఅనేకహామీలుఇచ్చిఅధికరంలోకివచ్చినకాంగ్రెస్‌పార్టీప్రభుత్వంరైతులనునట్టేటముంచిందనిఇప్పటివరకుసగంమందిరైతులకురుణమాఫీజరగకఅనేకఇబ్బందులుపడుతున్నారనియాసంగివానకాలంపంటలకురైతుభరోసాఇవ్వలేదనివరిపంటకు500బోనస్‌ఇస్తానని‌చెప్పిమాటతప్పారనిమళ్లీఇప్పుడుసన్నవడ్లకే బోనస్‌ఇస్తామనిఅనడంసిగ్గుచేటనికౌలురైతులకువ్యవసాయకూలీలకుఇచ్చినహామీఉసేత్తడంలేదన్నారురైతులుపండించినప్రతిపంటకుగిట్టుబాటుధరకల్పిస్తూవరిపంటకుఅన్నిరకాలధాన్యానికి500రూపాయలబోనస్‌ఇవ్వాలనిరెండుపంటలపెట్టుబడిసాయంఎకరాకు15వేలరూపాయలుతక్షణమేవిడుదలచేసిరైతులఖాతాలోజమచేయాలనిమేనిఫెస్టోలోచెప్పినట్టుకౌలురైతులకున్యాయంచేయాలనిఆయనఅన్నారు.ప్రభుత్వానికివచ్చేస్థానికసంస్థలఎన్నికల్లోభారీమూల్యంచెల్లించకతప్పదనిఆయన తెలిపారు.ప్రభుత్వం ఇచ్చినఆరుగ్యారెంటీలుఅమలుచేయనియెడలబిజెపిపార్టీరైతుల పక్షానపెద్దఎత్తునరాస్తారోకోలుధర్నాకార్యక్రమాలుచేస్తామని ఆయనతెలిపారు.

# ప్రజాసమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గం

**–సిపిఎం.జిల్లాకార్యదర్శి చింతమల్ల రంగయ్య..**

**నర్సంపేట:ప్రజాజ్యోతి**

నర్సంపేట పట్టణ మహాసభలు పట్టణంలోని ఐఎంఏ పంక్షన్ హాల్ లో పట్టణ కమిటీ సభ్యులు గడ్డమీది బాలకృష్ణ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన సీపీఎం జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు పోరాటాలే మార్గం అని అన్నారు. కేంద్రం లోని మోడీ నాయకత్వం లోని బిజెపి ప్రభుత్వం ప్రజల మధ్య కులాలు మతాల మధ్య చీలిక తీసుకువచ్చి విద్వేషాలు రెచ్చగొట్టి పాలన సాగిస్తున్నదని, దేశంలో ప్రజల ప్రజాస్వామిక హక్కులు కాలరాసి నియంతృత్వ పాలన తీసుక రావడానికి బిజెపి నాయకత్వం లోని మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని, ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రజా పోరాటాలను సాగించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రం లో అధికారం లో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రధాన హామీలను అమలు చేయడం లో మినవేశాలు లెక్కిస్తున్నదని , ప్రధానంగా రైతు రుణమాఫీ అమలు చేయడం లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు,బిజెపి దేశంలో మూడవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత మతోన్మాదం విపరీతంగా పెరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. మనిషి ఏం తినాలో, ఏ బట్టలు వేసుకోవాలో బిజెపి నేతలు చెప్పడం హాస్యాస్పదంగా ఉందని వారు అన్నారు. హిందువులు పేరుతో మత రాజకీయాలు చేస్తూ హిందువులపై అదనపు ఆర్థిక భారాలు మోపడం ఏమిటి అని ప్రశ్నించారు. ప్రతి ఎన్నికల సమయంలో భావోద్వేగాలను రెచ్చగొట్టే పనిలో బిజెపి నేతలు వున్నారని విమర్శించారు. నూతన ఆర్థిక విధానాలతో దేశంలో సంక్షోభం ఏర్పడింది అని, మరోవైపు ప్రజలు ఉద్యమాల్లోకీ రాకుండా మతాన్ని ముందుకు తెచ్చి దేశ ప్రజలతో బిజెపి నేతలు ఆటలు ఆడుతున్నారని వారు ధ్వజమెత్తారు. హామీల అమలుకు ప్రజా ఉద్యమాలు నిర్మించాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో పార్టి జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈసంపెల్లి బాబు, భూక్యా సమ్మయ్య, కోరబోయినా కుమారస్వామి, పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్, పట్టణ కమిటీ సభ్యులు కందికొండ రాజు, శాఖ కార్యదర్శులు ఎండి ఫరిదా, బిట్ర స్వప్న, వజ్జంతి విజయ ఇప్పు సతీష్, కలకోట అనిల్ ఉదయగిరి నాగమణి విలియం కేరి, హన్మకొండ సంజీవ, మోలుగురి రాజు, దాసరి నరేష్ గణిపాక ఇంద్ర, బి లక్ష్మి, పార్టి సభ్యులు పాల్గొన్నారు .

# తహసీల్దార్ కు వినతి పత్రం సమర్పించిన 'తపస్' నాయకులు



**ఆత్మకూరు, అక్టోబర్ 28, (ప్రజా జ్యోతి):**

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) మండల నాయకులు సోమవారం తహసీల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు రావలసిన 4 డీఏ లు, ఈ కుబేర్ లో పెండింగ్ లో ఉన్న బిల్లులను విడుదల చేయాలని తహసీల్దార్ ద్వారా తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి వినతి పత్రం అందించారు. నూతన ప్రభుత్వం ఏర్పడి పది నెలలు గడిచినప్పటికీ ఆర్థిక పరమైన ఎలాంటి ప్రయోజనం కలుగలేదన్నారు. బకాయి పడ్డ నాలుగు డీఏ లు వెంటనే విడుదల చేయాలని, ఈ కుబేర్ లో పెండింగ్ లో ఉన్న బిల్లులను విడుదల చేయాలని, పీఆర్సీ కమిటీ రిపోర్ట్ పూర్తి స్థాయిలో అమలు చేయాలని వారు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ మూడు అంశాలను ప్రభుత్వం 22 నవంబర్ వరకు అమలు చేయనట్లయితే నవంబర్ 23 నుండి హైదరాబాద్ నందు ధర్మాగ్రహ దీక్ష చేపడుతామని వారు పేర్కొన్నారు. వినతి పత్రం సమర్పించిన వారిలో మండల ప్రెసిడెంట్ భాను ప్రసాద్, రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు చిదిరాల సుధాకర్ తదితరులు ఉన్నారు.

# రెడ్డి గాండ్ల కులస్తులకు బిసి-బి,6 సర్టిఫికెట్ ఇవ్వద్దు

**– అఖిల గాండ్ల తెలికుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పిల్లలమర్రి రాము**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):**



రెడ్డి గాండ్ల కులస్తులకు బిసి –బి,6 సర్టిఫికెట్ ఇవ్వద్దని అఖిల గాండ్ల తెలికుల సంఘం రాష్ట్రఉపాధ్యక్షుడు పిల్లలమర్రి రాము డిమాండ్ చేశారు.రెడ్డి సామజిక వర్గానికి చెందిన రెడ్డి గాండ్ల వారు అఖిల గాండ్ల తెలికుల గాండ్ల కులంనకు సంభందించిన బిసి–బి,6లో చేర్చాలని రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని,అలా కులం సర్టిఫికెట్ ఇవ్వద్దని అన్నారు.ఈ సందర్భంగా గాండ్ల తెలికుల దేవతిల కులంకు సంభందించిన సంఘాలు,ఉపకులాలకు సంభందించిన సంఘాలు, కులస్తులు,తోటి బిసి నాయకులకు తెలియజేయు విషయం ఏమనగా..రెడ్డి గాండ్ల వారు మా గాండ్ల కులం వారు కాదని,రెడ్డి గాండ్ల వారిని ఎట్టి పరిస్థితుల్లో మా గాండ్ల జాబితాలో కలుపవద్దని కోరారు.ఈ విషయాలను ప్రతి జిల్లా గాండ్ల సంఘం ద్వారా ముఖ్యంగా తోటి బిసి సంఘాల నాయకులకు రెడ్డి గాండ్లను బిసిలలో చేర్చడం వల్ల బిసి వర్గాలకు స్థానిక ఎన్నికలలో బిసి–బి పిల్లలకు,ఉద్యోగాలలో రిజర్వేషన్ లో చాలా అన్యాయం జరుగుతుందని అన్నారు.దీన్ని ఖండిస్తూ ఇటువంటి నిర్ణయం ఏదైనా ఉంటే రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని కోరారు.

# మండల అధికారులతో తహసిల్దార్ సమావేశం



వెంకటాపురం అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి) :

ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఖమ్మం-నల్గొండ-వరంగల్ టీచర్ ఎమ్మెల్సీ స్థానాలకి నోటిఫికేషన్ విడుదలైన సందర్భంగా సోమవారం స్థానిక తహసిల్దార్ లక్ష్మీ రాజయ్య రెవెన్యూ కార్యాలయంలో ఎంఈఓ,పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,బిఎల్ వోలతో టీచర్స్ ఓటర్ నమోదు విధి,విధానాలపై మండల అధికారులతో సమావేశం నిర్వహించారు.ఓటర్ నమోదు చేసుకునే ఉపాధ్యాయులు ఒకటి నవంబర్2024 లోపు ఆరు సంవత్సరాలలో మూడు సంవత్సరాలు ఉన్నత పాఠశాలలో పనిచేసినట్లు సర్వీస్ సర్టిఫికెట్,ఆధార్ కార్డు,ఓటర్ ఐడి,ఫోన్ నెంబర్,ఈమెయిల్ ఐడి,పాస్ ఫోటోతో ఫారం19 తో ఓటర్ నమోదు చేసుకోవాలని,చివరి తేదీ నవంబర్ ఆరుగా తెలియపరిచారు.

# వరంగల్ బ్రాంచి ఎల్ఐసి ఏజెంట్ల గేట్ ధర్నా




వరంగల్ సిటీ, అక్టోబర్ 28(ప్రజాజ్యోతి):

ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ డెవలప్మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఐఆర్డిఏఐ) విధానాలకు వ్యతిరేకంగా నగరంలోని ములుగు రోడ్డులో గల ఎల్ఐసి వరంగల్ డిస్ట్రిక్ట్ బ్రాంచ్-2 కార్యాలయం ముందు లియాఫీ- 1964 యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం ఎల్ఐసి ఏజెంట్లు లంచ్ అవర్ గేట్ ధర్నా నిర్వహించారు. ఇట్టి ధర్నా కార్యక్రమంలో యూనియన్ డివిజన్ అధ్యక్షులు వై.వి కృష్ణారావు, నాయకులు పులి సుధాకర్ పాల్గొని సంఘీభావం తెలిపి మాట్లాడుతూ ఏజెంట్లు అందరూ ఐకమత్యంగా ఉండి సమస్యల పరిష్కారానికి పోరాటం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా యూనియన్ బ్రాంచి అధ్యక్షులు పబ్బ రాజా శ్రీనివాసరావు మాట్లాడుతూ పెంచిన ప్రీమియం రేట్లు తగ్గించాలని, ఏజెంట్లకు తగ్గించిన కమిషన్ పెంచాలని, క్లా బ్యాక్ నిర్ణయాన్ని తొలగించాలని, పేంచిన సమ్ ఎశుర్డ్ ను తగ్గించాలని, సీకేవైసీ విధానాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏజెంట్లు డిమాండ్లను తెలుపుతూ పెద్ద ఎత్తున నినాదాలు నినాదాలు చేశారు. ఏజెంట్ల డిమాండ్లను పరిష్కరించకుంటే నిరసనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి అశోక్, కోశాధికారి శ్రీనివాస్, ముఖ్య నాయకులు రాజీ రెడ్డి, రవీందర్ రావు, శ్రీనివాస చారి, సతీష్, సత్యనారాయణ, తిరుపతి, కుమారస్వామి, వెంకటేశ్వర్లు, బిక్షపతి, వీరస్వామి, తిరుపతి రెడ్డి, రవి బాబు, శ్రీకాంత్, రాజు, హరినాథ్,శ్రీనివాస్, శివ, ప్రభాకర్, శంకర్, మహిళా నాయకురాలు ప్రతిమ, సునీత, శ్రావణి, రజనీ, సరిత మరియు సుమారు వంద మంది ఏజెంట్లు పాల్గొన్నారు.

# నిరుపేద విద్యార్థినికి ఆర్థిక సహాయం

**-అందించిన డాక్టర్ ఏ మోహన్ రావు.**

నర్సంపేట/ప్రజాజ్యోతి



బాలికల ఉన్నత చదువు కొరకు పేదరికం అడ్డు కాకూడదని నర్సంపేటలోని మాతృభూమి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఏ మోహన్ రావు వినోద అన్నారు. నర్సంపేట పట్టణానికి చెందిన ఉద్యమకారుడు ,సామాజికవేత్త కల్లపల్లి ప్రణయ్ దీప్ కూతురైన కల్లపల్లి ఉద్యమ కరుణ దీపు 2024 నీట్ ప్రవేశ పరీక్షలో లో 720 మార్కుల గాను 526 మార్కులు సాధించి సూర్యాపేటలోని ప్రభుత్వ వైద్య కళాశాల యందు ఎంబిబిఎస్ అడ్మిషన్ పొందడం జరిగింది. కానీ నిరుపేదం పేదరికం మరియు ఇతర కారణాల వలన చదువుకు ఆటంకం కలుగుతుందని దీనికి సహాయం చేయాలని మాతృభూమి చారిటబుల్ ట్రస్ట్ ను ఆశ్రయించగా దీనికి సానుకూలంగా స్పందించిన ట్రస్ట్ చైర్మన్ ఏ మోహన్ రావు మరియు వినోద స్పందించి తన ఎంబిబిఎస్ చదువుకు రానున్న ఐదు సంవత్సరాలు ఆర్థిక సహాయము అందించడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ ఏ మోహన్ రావు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో బాలలు,బాలికల చదువుకు పేదరికము ఇతర కారణాలు అడ్డుగా మారుతున్నాయని కానీ అటువంటి వారిని చేరదీసి వారి ఉన్నతమైన చదువుకు ఆర్థిక సహాయం మరియు వారి ఎదుగుదలకు పూర్తి సహకారం అందించుటకు గాను ట్రస్ట్ ఉద్దేశాలలో భాగంగా మేము ఈ యొక్క ఆర్థిక సహాయాన్ని తనకు కావలసిన ఫీజును ప్రతి సంవత్సరం చెల్లించడానికి ట్రస్టు నిర్ణయించిందని కావున తన లక్ష్యాన్ని సాధించడానికి మేము సహాయపడుతున్నామని తెలిపారు అంతేకాకుండా మంచి ఉన్నతమైన మార్కులు సాధించి ప్రభుత్వ వైద్య కళాశాలలో అడ్మిషన్ పొందిన ఉద్యమ కరుణదీపును ఈ సందర్భంగా అభినందించారు ఈ సమయంలో మొదటి సంవత్సరం ఫీజు రూపాయలు 49 వేల రూపాయలు డిడి రూపంలో అందించడం జరిగింది. ఈ యొక్క ట్రస్టు ద్వారా సహాయం మాకు అందజేసినందుకు గాను మేము కృతజ్ఞతలు చెల్లిస్తున్నామని విద్యార్థి తండ్రి ప్రణయ్ దీప్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు తాను డాక్టర్ చదువు పూర్తి చేసి నిరుపేదలకు కూడా సహాయం చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

# జనార్ధన్ మరణం పద్మశాలి సంఘానికి తీరనిలోటు

**- మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన**
**-పద్మశాలి సంఘం వ్యవస్థాపకులు వేముల బాలరాజు**

రఘునాథపల్లి, ఆగస్టు 28 (ప్రజాజ్యోతి)



చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిపిఐ రాష్ట్ర నేత మంగళపల్లి జనార్ధన్ మరణం పద్మశాలి సమాజానికి తీరనిలోటని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పని చేయాలని పద్మశాలి సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ఎంపీపీ వేముల బాలరాజు నేత అన్నారు. సోమవారం అనారోగ్యంతో మృతి చెందిన జనగామ పట్టణానికి చెందిన మంగళపల్లి జనార్ధన్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళు లర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశాలి సమాజ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన జనార్ధన్ సేవలు మరువలేని అన్నారు తెలంగాణ ప్రాంతంలో పద్మశాలీల సాధన కోసం నిరంతరం పోరాడిన ఏకైక వ్యక్తి జనార్ధన్ అని అన్నారు కార్యక్రమంలో జనగామ జిల్లా పద్మశాలి సంఘం ప్రచార కార్యదర్శి చింతకింది కృష్ణమూర్తి నేత,స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ ఇన్చార్జి గజ్జల దామోదర్ నేత, చిల్పూర్ మండల కార్యదర్శి బండారి రాజ్ కుమార్ నేత, రాష్ట్ర నాయకులు శ్యామల పరమేశ్వర్ నేత తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 30న వర్ధన్నపేట ప్రెస్ క్లబ్ కార్యాలయం ప్రారంభం





**-అతిధులకు ఆహ్వాన పత్రికలు అందజేసిన కమిటీ సభ్యులు**

వర్ధన్నపేట, అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి) :

వర్ధన్నపేట ప్రెస్ క్లబ్ (ప్రింట్ మీడియా )కార్యాలయం ఈ నెల 30న ప్రారంభించనున్నట్లు ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు ఐత ప్రవీణ్ కుమార్,అధ్యక్షులు మల్లెపాక కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం హన్మకొండలో స్థానిక శాసనసభ్యులు కేఆర్ నాగరాజు,టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, ఇండస్ట్రీయల్ బోర్డు మాజీ డైరెక్టర్ ఈగ మల్లేశం, టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్,ప్రముఖ న్యాయవాది నిమ్మాని శేఖర్ రావు,మాజీ ఎమ్మెల్యేలు కొండేటి శ్రీధర్,వన్నాల శ్రీరాములు, బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు బీజేపీ గంట రవికుమార్, తదితరులను మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ జనరల్ సెక్రటరీ నాంపల్లి మల్లేశం, ఉపాధ్యక్షులు బుర్ర వెంకటరమణ, ట్రెజరరీ పిట్టల భాస్కర్, ముఖ్య సలహాదారు బిర్రు కరుణాకర్,ప్రచార సమన్వయకర్త పసునూరి మురళి,కార్యవర్గ సభ్యులు గడ్డం నాగరాజు, గడ్డం రాజేందర్ తదితరులు పాల్గొన్నారు...

# ప్రజా ప్రభుత్వంలో మారుమూల తండాలకు సిసి రోడ్లు, బీటీ రోడ్డు

– మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్

పర్వతగిరి, అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి)

పర్వతగిరి మండలం ఏబి తండ గ్రామంలోని చాంప్లా తండాలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్. వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు పిడిఎఫ్ నిధులతో మంజూరైన సిసిరోడ్డు పనులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస నాయక్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో మారుమూల తండాలకు సిసి రోడ్లు, బీటీ రోడ్డు ఇతర సంక్షేమ పథకాలు అందించేది కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో గిరిజన తండాలకు హరిజనవాడ లకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని అన్నారు. గత ప్రభుత్వం మాటలు చెప్పిందే తప్ప అభివృద్ధి పనులు శూన్యమని అన్నారు. గత ప్రభుత్వంలో ప్రత్యేక గ్రామపంచాయతీలు ఏర్పాటు చేశారు గాని నిధులు కేటాయించలేదని అన్నారు. ప్రజా సంక్షేమ కోసం మా నాయకుడు వర్ధన్నపేట శాసనసభ్యులు అహర్నిశలు కృషి



చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏబి తాండ గ్రామ పార్టీ అధ్యక్షుడు మాలుతి రవి, గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కిషన్ నాయక్, రమేష్ నాయక్, శ్రీనివాస్,సర్వర్,చింత నెక్కొండ గ్రామ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి శ్రీనివాస్,ధూప తండా గ్రామపంచాయతీ అధ్యక్షుడు తిరుపతి, మోహన్ నాయక్, గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే దాన్యాన్ని విక్రయించాలి

–చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేతా వెంకటచారి

బచ్చన్నపేట అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి):

ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే వరి ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని చేర్యాల మార్కె ట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకటాచారి.అన్నారు.మండలంలోని మన్సాన్పల్లి గ్రామంలో కొనుగోలు కేంద్రానికి సోమవారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రుణమాఫీ చేసిన ఘనత కేవలం సీ ఎం రేవంతరెడ్డికే దక్కిందన్నారు. ప్రభుత్వం ఏ ర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యానికి మద్దతు ధర లభిస్తుందని అన్నారు. కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సి సి నర్సిములు దిపిక గ్రామ సంఘం అధ్యక్షురాలు కవిత, వి ఓ ఓ బి సభ్యులు, కొనుగోలు కమిటీ సభ్యులు పద్మ, నవనీత, లక్ష్మి, ధనలక్ష్మి,



సోని,వి ఓ ఏ, రేణుక, అమాలి సంఘం అధ్యక్షుడు మల్లేశం, భాగ్య, శిరీష,లక్ష్మీ,బాగులు, బత్తిని బిక్షపతి, బత్తిని వెంకటేష్,నడిగొట్టు శ్రీకాంత్, ఆంజనేయులు, కుమార్, చంద్రయ్య, మహేష్, శ్రీధర్, హరిబాబు, బిక్షపతి, రాజు, కొండయ్య, మల్లేశం, వెంకటేష్, గ్రామ రైతులు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లో బూత్ కమిటీలే పార్టీకి అండా

–బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి

ఆత్మకూరు, అక్టోబర్ 28, (ప్రజా జ్యోతి):

బిజెపి పార్టీకి గ్రామీణ ప్రాంతాల్లో బూత్ కమిటీలే అండగా నిలుస్తాయని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి తెలిపారు. సోమవారం ఆత్మకూరు మండల కేంద్రంలో స్థానిక జివిఆర్ ఫంక్షన్ హాల్ లో పరకాల నియోజకవర్గ స్థాయి సభ్యత్వ నమోదు సమీక్షా సమావేశం మరియు క్రియాశీల సభ్యత్వ నమోదు వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సమావేశాన్ని జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఉన్నటువంటి 239 బూతులలో బూత్ కమిటీలు నియమించాలంటే రాష్ట్ర పార్టీ ఆదేశాల ప్రకారం ప్రతి బూతులో 200 సభ్యత్వాలు తొందరగా పూర్తి చేయించాలని సూచించారు. క్రియాశీల సభ్యత్వం కావాలనుకున్నటు వంటి కార్యకర్తలు కనీసం 100 సాధారణ సభ్యత్వాలు పూర్తి చేయించాలని తెలిపారు. బూత్ కమిటీలు బలంగా ఉంటేనే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ వార్డ్ మెంబర్లు సర్పంచులు ఎంపీటీసీలు గెలుస్తారన్నారు. సభ్యత్వ నమోదు నవంబర్ 5వ తారీఖు వరకు పూర్తి చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాదరావు,



బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి, సిరంగి సంతోష్ కుమార్, గుజ్జ సత్యనారాయణ రావు, జిల్లా సభ్యత్వ ప్రముఖ్ ఆర్పి జయంత్ లాల్, సహ ప్రముఖులు కొలను సంతోష్ రెడ్డి, నర్మెట్ట శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్, గురిజాల శ్రీరామ్ రెడ్డి, జిల్లా కార్యదర్శులు పగడాల రాజ కుమార్, మొలుగూరి శ్రీనివాస్, ఒబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు బెజ్జంకి పూర్ణ చారి, నియోజకవర్గ కన్వీనర్ ముల్క ప్రసాద్, ఆత్మకూరు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బలవంతుల రాజు, ఉప్పుగళ్ళ శ్రీకాంత్ రెడ్డి, బయ్య పైడి, గోగుల రాజిరెడ్డి, దేవేందర్, బుట్టి కుమారస్వామి, వివిధ మండలాల సభ్యత్వ ప్రముఖులు సహ ప్రముఖులు జిల్లా మండల నాయకులు భూత్ అధ్యక్షులు వివిధ మోర్చాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల సంఘం ఏకగ్రీవంగాఎన్నిక



రాయపర్తి మండలం అక్టోబర్ 28 ప్రజా జ్యోతి.

రాయపర్తి మండలం భవన నిర్మాణ కార్మికుల సంఘం కమిటీ ఎన్నిక సోమవారం రాయపర్తి మండలం భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు బల్లెం యాదగిరి అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. సందర్భంగా ఎన్నికలలో గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా బొమ్మన బోయిన అశోక్. ఉపాధ్యక్షులుగా పీరని ఎంకన్న, ప్రధాన కార్యదర్శి అయిత కుమార్ కోశాధికారి ఎండి హుస్సేన్, సహాయ కార్యదర్శి మచ్చ భాస్కర్, ప్రచార కార్యదర్శి ఆమదాపాకు కోటి, కార్యవర్గ సభ్యులు సుబ్బారావు, మహేందర్ రాజయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు బొమ్మన పైన అశోక్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంఘం సమస్యల గురించి నిరంతరం పోట్లాడి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని ఆయన తెలిపారు.

# నేడు 'ప్రతిమ రిలీఫ్ మెడికల్ కాలేజీ' వారిచే ఉచిత వైద్య శిబిరం

దామెర, అక్టోబర్ 28, (ప్రజా జ్యోతి):

ప్రతిమ రిలీఫ్ మెడికల్ కాలేజీ మరియు హాస్పిటల్ వారిచే ఉచిత వైద్య శిబిరం, రక్తదాన శిబిరం నిర్వహించనున్నారు. నేడు దామెర మండలం ఒగ్లాపూర్ గ్రామ పంచాయితీలో డాక్టర్లచే ఉచిత ఓపి చూడనున్నట్లు హాస్పిటల్ మేనేజిమెంట్ ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ పంచాయతీ నందు ఉదయం 9:00 గంటల నుండి 1:00 గంటల వరకు డాక్టర్లు అందుబాటులో ఉంటారని తెలిపారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారందరు గ్రామపంచాయతీ దగ్గరికి వచ్చి ఉచిత వైద్య పరీక్షలు చేయించుకొని, మందులు తీసుకోవచ్చన్నారు. ఉచిత ఓపి కి వచ్చే వారు పాత రిపోర్ట్స్ ఉన్నచో వెంట తెచ్చుకోవాలని తెలిపారు. ప్రతిమ హాస్పిటల్‌లో కొన్ని శస్త్రచికిత్సలు ఆరోగ్యశ్రీ ద్వార ఉచితంగా అందుబాటులో ఉన్నాయన్నారు. హెర్నియా ఆపరేషన్, థైరాయిడ్ ఆపరేషన్, అపెండెక్టమీ ఆపరేషన్, ముక్కు ఆపరేషన్, చెవి ఆపరేషన్ మొదలగునవి ఉచితంగా ఆరోగ్యశ్రీ నందు చేయనున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని హాస్పటల్ మేనేజిమెంట్ వారు తెలిపారు.

# ఆరోపిత సీఏపై అధికారుల విచారణ

మరిపెడ,అక్టోబర్ 28(ప్రజా జ్యోతి)

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామంలోని స్వయం సహాయక మహిళా సంఘం స్వాతిముత్యం సీఏ షేక్ మెహరున్నీసా పని తీరు,ఆర్థిక లావాదేవిలాపై ఆరోపణ చేస్తూ ఈ నెల 13వ తేదీన మహిళా సభ్యులు సంబంధిత కార్యాలయంలో ఫిర్యాదు చేశారు.శ్రీ నిధి రుణాలు, గ్రామసంఘం లెక్కలు, బ్యాంకు ఋణాలపై కమీషన్లపై ఆరోపణలు చేస్తూ ఫిర్యాదు చేశారు.వీటిపై విచారణ జరిపి సభ్యులను మోసగిస్తున్న సీఏను తొలగించాలని తీర్మాణం చేస్తూ అధికారులకు వినతి అందించారు.ఈ విషయంపై సోమవారం జిల్లా డీపీఎం శ్రీనివాస్ మరిపెడ మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో ప్రాథమిక విచారణ చేపట్టారు.ఎల్లంపేట గ్రామంలోని అన్ని సంఘాల మహిళలను సీఏలను వేర్వేరుగా విచారణ చేశారు. వారి నుంచి స్టేట్ మెంట్లు రికార్డు చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రాథమిక విచారణ పూర్తి చేశామని విచారణ విషయాలు ఉన్నతాధికారులకు నివేదించారు.

# ఆన్లైన్ మోసాల పట్ల జాగ్రత్త వహించండి

- చదువుకునే సమయంలో చెడు ఆలోచనలను తావివ్వద్దు.
-అవసరమైన మేరకు మాత్రమే సోషల్ మీడియాను ఉపయోగించాలి.
- గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు తెలపవద్దు
- మహబూబాబాద్ ఉమెన్ సెల్ మరియు షీ టీం ఎస్సై- సునంద.






మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబరు 28(ప్రజాజ్యోతి)

మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య ఆధ్వర్యంలో మహబూబాబాద్ షీ టీమ్స్ ఎస్సై సునంద మహబూబాబాద్ పట్టణంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల డిగ్రీ కళాశాల నందు ఫ్రెషర్స్ డే పార్టీ సందర్భంగా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రసుల్లా మేడం ఇన్విటేషన్ మేరకు విద్యార్థినిలకు షీ టీమ్స్ గురించి అవగాహన కార్యక్రమంను, ఫ్రెషర్స్ డే పార్టీలో భాగంగా ది: 28 -10 -2024 న విద్యార్థినిలకు మహిళల భద్రత మరియు రక్షణ ర్యాగింగ్ మరియు హ్యూమన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు డ్రగ్స్ మొత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఎవరైనా ఈవ్ టీజింగ్ నకు గురైనప్పుడు ఎలా సంప్రదించాలి, పిటిషన్ ని ఏ విధంగా ఇవ్వాలి, మొదలగు వాటి గురించి అవగాహన కల్పించారు. మహిళలు మరియు బాలికలు మొబైల్లో ఫోటో మార్ఫింగ్ పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రస్తుత ఆధునిక సమాజంలో సెల్ఫోన్లో ఆన్లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయని, ఇటువంటి ఆన్లైన్ మోసాలకు గురి కాకుండా మిమ్మల్ని మీరే కాపాడుకోవాలని, ఆన్లైన్లో వివిధ యాప్ లో మీ ఫొటోస్ పెట్టుకోవద్దు అని, దానివల్ల మీ ఫోటోలను మార్ఫింగ్ చేసి ఆడపిల్లల్ని లైంగికంగా వేధిస్తుంటారు కాబట్టి విద్యార్థినిలు కేవలం భవిష్యత్తు మీదనే దృష్టి పెట్టాలి తప్ప మరే ఇతర వ్యామోహాలకు ఆకర్షణలకు గురి కావద్దని షీ టీం ఎస్ఐ సునంద సూచించారు. విద్యార్థినిలు అపరిచిత వ్యక్తుల పట్ల మొత్తంగా ఉండాలని, బెదిరింపులకు భయపడవద్దని అవగాహన కల్పించారు. ప్రత్యేకంగా ప్రధాన కూడలిలో, చౌరస్తాలలో, బస్టాండ్, రైల్వే స్టేషన్ ముఖ్యమైన టెంపుల్స్ ,పార్కులు ప్రాంతాలలో నిరంతరం షీ టీంలు పనిచేస్తాయని బాధితులు100 లేదా షీ టీం నెంబర్ అయినా 8712656 935,7901142009 నెంబర్లకు కానీ ఫోన్ చేసి వివరాలు తెలపాలని కోరారు. భరోసా కోఆర్డినేటర్ జోష్నా మేడం ఒకసారి చట్టం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రసుల్ల మేడం వారి యొక్క అధ్యాపక సిబ్బంది, షీ టీం సిబ్బంది అరుణ పార్వతి మరియు రమేష్ , భరోసా సపోర్ట్ పర్సన్ జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయురాలిని సన్మానించిన మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్

-ప్రతి ఉద్యోగి కి ఉద్యోగ విరమణ సహజం
-శేష జీవితం ఆరోగ్యాలు అష్టైశ్వర్యాలతో ఉండాలి
-ఉపాధ్యాయ వృత్తి లో నిస్వార్థ సేవలు



నర్సంపేట/ప్రజాజ్యోతి

నర్సంపేట పట్టణంలోని జెడ్పి ఎస్ఎస్ మోడల్ స్కూల్లో తెలుగు ఉపాధ్యాయురాలు రజిని కుమారి ఉద్యోగ విరమణ కార్యక్రమంలో నర్సంపేట మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శాంతకుమారి అధ్యక్షత వహించగా వేముల సాంబయ్య గౌడ్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి నిస్వార్థపూరితమైందని విద్యార్థులకు ఉపాధ్యాయులు ఆదర్శంగా నిలుస్తారని ఉపాధ్యాయులు విద్యార్థులను సొంత వ్యక్తుల వారి భవిష్యత్తు తీర్చిదిద్దాలనే తపనతో విధులు నిర్వహిస్తారని అన్నారు. ప్రతి ఉద్యోగికి ఉద్యోగ ధర్మం ప్రకారం పదవి విరమణ తప్పనిసరి అని ఉద్యోగ విరమణ పొందిన రజిని కుమారి శేష జీవితం ఆయురారోగ్యాలతో కొనసాగాలని అవకాశాలను బట్టి వారి యొక్క సేవలను విద్యార్థులకు అందించాలని కోరారు. అనంతరం ఉపాధ్యాయుల సమూహం రజిని కుమార్ శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్యాం ప్రసాద్, వేణుగోపాల్, మురళి ,రవి ,కాంగ్రెస్ పార్టీ నాయకులు దండెం రతన్ కుమార్ ఎన్ ఎస్ యు ఐ పట్టణ అధ్యక్షులు ఉత్తంకుమార్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



కేసముద్రం, అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి):

మండలంలోని ఇంటికన్నె గ్రామంలో గత రెండు రోజుల క్రితం ఓ వ్యక్తి ఇనుప రాడుతో కొట్టుకొని పగిలిన మద్యం సీసాతో కడుపులో పొడుచుకుంటున్న మతిస్థిమితం లేని వ్యక్తి చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు ఎస్సై మురళీధర్ రాజు తెలిపారు. ఎస్సై తెలిపిన కథనం ప్రకారం అస్సాం రాష్ట్రం, శివసాగర్ జిల్లా, అంగూరి తాలూకా, బర్భం, గ్రాంట్ బేగన్ గ్రామానికి చెందిన దుక్కు ఘర్ అనే మతిస్థిమితం లేని వ్యక్తి గత రెండు రోజుల క్రితం ఇంటికన్నె గ్రామంలో తనకు తాను ఇనుపరాడు పగిలిన మద్యం సీసాతో తీవ్రంగా గాయాలు చేసుకున్నట్లు తెలిపారు .తీవ్రంగా గాయపడిన సదరు వ్యక్తిని మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడని ఈ విషయంపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మురళీధర్ రాజు పేర్కొన్నారు.

# ఉపాధ్యాయ ధర్మాగ్రహ దీక్ష లో భాగంగా తహసిల్దార్ కార్యా లయంలో

- వినతిపత్రం సమర్పించిన టిపియూఎస్ నాయకులు
- నవంబర్ 5న వరంగల్ జిల్లా కలెక్టరేట్ వద్ద, నవంబర్ 23న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద
- ఉపాధ్యాయ ధర్మాగ్రహ దీక్షలో ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొనాలి టిపియూఎస్ జిల్లా నాయకులు




పర్వతగిరి, అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి)

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టిపియూఎస్ ) రాష్ట్ర శాఖ నిర్ణయం మేరకు పెండింగ్ లో ఉన్న డిఏ లు,మెడికల్ ,ఇతరబిల్లులు,పిఆర్సీలను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో పర్వతగిరి తహసీల్దార్ కి వినతి పత్రం అందజేశారు. ఈ నిరసన కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టిపియూఎస్) వరంగల్ జిల్లా అధ్యక్షుడు బత్తిని వెంకటరమణ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుల సతీష్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బత్తిని వెంకటరమణ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిజాయితీతో,నిబద్ధతతో పని చేస్తున్న టిపియూఎస్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర శాఖ ఇచ్చిన ధర్మాగ్రహ దీక్ష పిలుపును అందుకుని ఈ నెల 22వ తేదీన అన్ని పాఠశాలలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశామని, ఈరోజు అన్ని తహసిల్దార్ కార్యాలయాల్లో వినతిపత్రాలు సమర్పించామని,నవంబర్ 5వ తేదీన వరంగల్ జిల్లా కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమాలలో ఉపాధ్యాయులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. నవంబర్ 23 న జరిగే చలో ఇందిరాపార్క్ రాష్ట్రస్థాయి ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుల సతీష్ మాట్లాడుతూ ఐదు డిఏలు పెండింగ్ లో ఉంటే కేవలం ఒక్కటి మాత్రమే ఇవ్వడం సరికాదని, వెంటనే మిగతా నాలుగు డిఏలను కూడా విడుదల చేయాలని, పెండింగ్ లో ఉన్న బిల్లులను తక్షణమే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోపు ఉపాధ్యాయ ఉద్యోగుల సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని రాతపూర్వకంగా మేనిఫెస్టోలో పెట్టిన ప్రభుత్వం పది నెలలైనా ఒక్క ఆర్థికపరమైన అంశాన్ని పరిష్కరించకపోవడం శోచనీయమన్నారు. వెంటనే పిఆర్సి రిపోర్టు తెప్పించి అమలు చేయాలని, హెల్త్ కార్డులు అన్ని కార్పొరేట్ ఆసుపత్రిలో అమలయ్యేలా ఇవ్వాలని, సిపిఎస్ రద్దు చేయాలని, పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు . టిపియూఎస్ నాయకులు వెంకటరమణ , తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో చేపట్టే జిల్లా, రాష్ట్రస్థాయి ధర్మాగ్రహ దీక్ష కరపత్రాలను, గోడపత్రికలను అందజేశారు. పలు పాఠశాలల్లో కరపత్రాలను, గోడపత్రికలను అందజేసి ఉపాధ్యాయులు నిరసన కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు.

# దామెర కు గిరిజన ఆశ్రమ పాఠశాల తరలింపు

దామెర, అక్టోబర్ 28, (ప్రజా జ్యోతి):
దామెర మండల కేంద్రానికి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల తరలించారు. గతంలో హనుమకొండ లోని బాలసముద్రంలో నిర్వహించిన పాఠశాలను దామెర మండల కేంద్రానికి తరలించారు. ఇందులో 295 మంది విద్యార్థులు ఉన్నట్లు ప్రిన్సిపాల్ సురేందర్ రెడ్డి తెలిపారు. ఎనిమిది మంది రెగ్యులర్ స్టాఫ్, ఆరుగురు కాంట్రాక్టు బేసిస్ స్టాఫ్ మొత్తం 14 మంది టీచింగ్ స్టాఫ్ ఉన్నారు. మండల కేంద్రంలోని ఐటీడీఏ కు చెందిన ట్రైనింగ్ సెంటర్ బిల్డింగ్ నందు ఈ పాఠశాల ఏర్పాటు చేశారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ.. విద్యార్థులకు నీటి సమస్య ఉన్నట్లు తెలిపారు. ఇప్పటికి రెండు బోర్లు వేసినట్లు చెప్పారు. అయినప్పటికీ నీళ్లు రాలేదని తెలిపారు. ఉన్నతాధికారులకు తెలిపి నీటి సమస్య తీర్చనున్నట్లు చెప్పారు. వార్డెన్ శ్రీమతి మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం ఫుడ్ అందిస్తున్నట్లు చెప్పారు. మెస్ వద్ద ఏర్పాటు చేసిన మెను ప్రతి విద్యార్థి వద్ద కూడా ఉంటుందన్నారు. మెనూ



పాటించక పోతే విద్యార్థులే ముందుకు వచ్చి అడుగుతారని తెలిపారు. ప్రస్తుతం ఉన్న రెండు బోర్లతో విద్యార్థులు సరి పెట్టుకుంటున్నారు. వేసవిలో కొంత నీటి కొరత ఏర్పడే అవకాశం ఉందన్నారు.

# ప్రజల అభిమానాన్ని చూరగొంటున్న ఎర్రబెల్లి పున్నం చందర్ రావు

-స్వంత ఖర్చులతో తుమ్మచెట్ల తొలగింపు




జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు ఎర్రబెల్లి పున్నం చందర్ రావు నిత్యం ప్రజాసేవలో నిమగ్నమగుతూ..ప్రజల అభిమానాన్ని చూరగొంటున్నాడు. మొగుళ్ళపల్లి నవాబుపేట గ్రామాల మధ్యన బీటీ రోడ్డుకు ఇరువైపులా తుమ్మ చెట్లు భారీగా పెరిగి వాహనదారులకు ఇబ్బందులు కలుగుతున్న నేపథ్యంలో గ్రామస్తుల కోరిక మేరకు ఆయన సోమవారం జెసిబి సహాయంతో అట్టి తుమ్మ చెట్లను తొలగించారు. నిన్న పెద్దమ్మ చెరువు కట్టకు భారీగా పెరిగిన తుమ్మ చెట్లను తొలగించి..ఈరోజు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కరీంనగర్ జిల్లాకు అనుసంధానంగా ఉండే బీటీ రోడ్డుకు ఇరువైపులా కలిగిన భారీ తుమ్మ చెట్లను తొలగించి ప్రజల మన్ననలను పొందుతున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, నియోజకవర్గ ప్రజలు ఆయనను అభినందిస్తున్నారు.

# జాతీయ ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి కమిటీ ఎన్నిక





మహాముత్తారం,అక్టోబర్ 28. ప్రజాజ్యోతి
దేశంలో ఎస్సీ రిజర్వేషన్ దుర్వినియోగం కాకుండా మరియు వారి సంక్షేమం సంస్కృతి సంప్రదాయాలు అలాగే రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను కాపాడుటకు కృషి చేస్తున్న జాతీయ రిజర్వేషన్ పరిరక్షణ సమితి సంఘమును తెలంగాణలో విస్తరింప చేసే దిశలో భాగంగా నూతన కమిటీని నియమించడం జరిగిందని జాతీయ ప్రధాన కార్యదర్శి ఉప్పలేటి లక్ష్మణ్ తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని వారి యొక్క సిద్ధాంతాన్ని ప్రజల్లోకి తీసుకుపోవాలని సూచించడం జరిగింది.జయశంకర్ భూపాలపల్లి జిల్లా కన్వీనరుగా పంతకాని సంపత్ మరియు కో- కన్వీనర్ గా వావిళ్ళ రవిని జిల్లా కమిటీ సభ్యులుగా పసుల నరేష్ భూతం మధుకర్ మేడిపల్లి సతీష్ వెల్ఫేర్ ప్రభాకర్ మస్కురి సాగర్ లను నియామిస్తు ఉత్తర్వులు జారి చేశారు.

# బాణాసంచా షాపులకు తప్పనిసరిగా పర్మిషన్ తీసుకోవాలి




కేసముద్రం, అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి ):
దీపావళి పండుగ సందర్భంగా మండల కేంద్రంలో క్రాకర్స్ (బాణాసంచా) షాపులు నిర్వహించే యజమానులు తప్పనిసరిగా పోలీస్ పర్మిషన్ తీసుకోవాలని ఎస్ఐ మురళీధర్ రాజ్ అన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేసి మాట్లాడుతూ మండల కేంద్రంలో క్రాకర్స్ షాపులు నిర్వహించేవారు పోలీస్ శాఖ నుంచి పర్మిషన్ తీసుకోవాలని గ్రామాలలో చిన్న క్రాకర్స్ ( బాణాసంచా) షాపులు పెట్టేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ



కొడకండ్ల / జనగామ, అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి) :
మండలంలోని పెదబాయి తండా గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ వాంకుడోత్ రాంకోటి తల్లి వాంకుడోత్ నెజమ్మ అకాలమరణం చెందగా పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ధరావత్ రాజేష్ నాయక్ ఆధ్వర్యంలో సోమవారం వారి కుటుంబాన్ని పరామర్శించి నెజమ్మ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా కల్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పెదబాయి తండా గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు భిక్షపతి నాయక్, గిర్ని తండా గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధీర్ నాయక్, లక్ష్మక్కపల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్, మండల ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి భాస్కర్ నాయక్, పెదబాయి తండా గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మంగు నాయక్, సీనియర్ నాయకులు కిష్టు, భిమాని నాయక్, రవి నాయక్, ఉపేందర్ నాయక్, యాకూబ్ నాయక్, మల్లేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షునిగా మౌటం మురళి కృష్ణ

. -ముదిరాజ్ సంఘాలలో యువతకు పెద్దపీట.

హనుమకొండ జిల్లా కమలాపూర్ 28 అక్టోబర్ (ప్రజాజ్యోతి) :
హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలను గత ఆరు నెలలుగా ఎంతో ఉత్కంఠ భరితంగా ఎదురుచూస్తున్న మత్స్య సహకార సంఘం అధ్యక్ష , కార్యవర్గ సభ్యుల ఎన్నిక ఎట్టకేలకు పూర్తి కావడం జరిగింది. నూతన కార్యవర్గ సభ్యులలో ఎక్కువ సంఖ్యలో యువకులకు ప్రాధాన్యత ఇవ్వడం అనేది ముదిరాజ్ సంఘాలలో ఒక నూతన ఉత్సాహాన్ని అందించింది. మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షునిగా మౌటం మురళీకృష్ణ, కార్యదర్శి గా మౌటం నిరంజన్, డైరెక్టర్లుగా మౌటం లక్ష్మయ్య, మౌటం బిక్షపతి, మౌటం కుమారస్వామి, బండి కొమురయ్య, జంగిలి సాంబయ్య, మౌటం రమేష్, గంధసిరి బిక్షపతి లు ఎన్నిక కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు గంధసిరి కొమురయ్య, మౌటం సమ్మయ్య, డా. మౌటం కుమారస్వామి, మౌటం శ్రీనివాస్, బండి రవి, గంధసిరి రవికుమార్, కొండ మొగిలి లు పాల్గొని నూతన కార్యవర్గానికి



శుభాకాంక్షలు తెలిపారు.

# మతి స్థిమితం లేని యువతిపై అత్యాచారం

-యువకునిపై కేసు నమోదు

ఆత్మకూరు, అక్టోబర్ 28, (ప్రజా జ్యోతి):

మతి స్థిమితం లేని యువతిపై అత్యాచారం చేసిన యువకునిపై కేసు నమోదు అయ్యింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆత్మకూరు మండలం కటాక్షపూర్ గ్రామానికి చెందిన ఓ మతి స్థిమితం లేని యువతి కుటుంబ సభ్యులు వ్యవసాయ పనులకు వెళ్లిన సమయంలో.. యువతి ఒంటరిగా ఉన్న సమయంలో.. అదే గ్రామానికి చెందిన మానగాని నాగరాజు అత్యాచారానికి పాల్పడ్డాడు. ఇంటి ముందు నిలిపిన ట్రాక్టర్ తీసుకు పోవటానికి వచ్చిన నిందితునికి యువతి ఒంటరిగా కనిపించటంతో.. యువతికి చెందిన పశువుల పాకలో అత్యాచారానికి పాల్పడ్డాడు. చుట్టు పక్కల వారు గమనించి 100 డయల్ చేశారు. నిందితుడు పారి పోయాడు. యువతి తల్లి దండ్రుల ఫిర్యాదు మేరకు నిందితునిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సంతోష్ కుమార్ తెలిపారు.

# ఝాన్సీ రెడ్డిని పరామర్శించిన పాలకుర్తి జర్నలిస్టులు



పాలకుర్తి అక్టోబర్ 28( ప్రజా జ్యోతి )

నియోజకవర్గంలో ని తొర్రూరు మండల కేంద్రంలో ప్రైవేటు షాపింగ్ ప్రారంభోత్సవ వేదిక కార్యక్రమంలో స్టేజి కూలి గాయాలైన ఝాన్సీ రెడ్డి ని హైదరాబాదులో తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిని పాలకుర్తి ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు సోమవారం పరామర్శించారు. శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి అర్చనలు పూజలు నిర్వహించిన కుంకుమ, ప్రసాదాన్ని ఝాన్సీ రెడ్డికి అందజేశారు. ఆరోగ్యం పరిస్థితిలను అడిగి తెలుసున్న అనంతరం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి నారు. ఈ కార్యక్రమంలో , ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుగులోతు దేవోజి, ఉపాధ్యక్షులు చిదిరాల ఎల్లయ్య,.కార్యదర్శి ఎండి పాష, గౌరవ అధ్యక్షులు చిట్యాల యాకయ్య, కొండపర్తి విష్ణుమూర్తి, సహాయ కార్యదర్శి కత్తుల యాదయ్య, ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు కామ్మగాని రమేష్ గౌడ్, సలహాదారులు రాపోలు రాంబాబు, మామిండ్ల సోమయ్య, ఎడవెల్లి సోము, గజ్జి రాజు, దాసరి యాకయ్య, చిట్యాల మధు, రాపోలు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు..

# రైతులపై ఉన్న మమకారంతో తుమ్మ చెట్ల తొలగింపు

మొగుళ్లపల్లి అక్టోబర్ 28 ప్రజాజ్యోతి:

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని పెద్దమ్మ చెరువు కట్టకు ఇరువైపులా తుమ్మ చెట్లు భారీగా పెరగడంతో అటువైపుగా వెళ్లే రైతులు ఇబ్బందులు పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు ఎర్రబెల్లి పున్నం చందర్ రావు దృష్టికి గ్రామస్తులు తీసుకువచ్చారు. కాగా వెంటనే స్పందించిన పున్నం చందర్ రావు రైతులపై ఉన్న మమకారంతో జెసిబితో తుమ్మ చెట్లను తొలగించి కట్టకు మరమ్మత్తులు చేయించారు. మానవతా దృక్పథంతో తుమ్మ చెట్లను తొలగించి రైతులకు మేలు చేసిన ఎర్రబెల్లి పున్నం చందర్ రావుకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# అందరికీ రాంబంటు రెడ్యానాయక్ కి నమ్మిన బంటు విద్యాసాగర్ కి జన్మదిన శుభాకాంక్షలు

డోర్నకల్ అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి)...

పిత్స సమానులు ఎమ్మెల్యే రెడ్యా నాయక్ ఆశీస్సులు అందుకుంటున్న,మానుకోట జిల్లా మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ విద్యాసాగర్,డోర్నకల్ మండల పట్టణ ప్రజల గొంతుక ఎవరికి కష్టం వచ్చినా, ఆయనకి తెలిస్తే చాలు వెంటనే ఫోన్ చేసి ఆరా తీస్తాడు,పేద ధనిక అనే తేడా లేకుండా అందరితో కలివిడిగా మాట్లాడుతాడు,స్థానిక ప్రజలకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పనులు అతి త్వరగా పూర్తిచేసేందుకు కృషి చేస్తాడు తెలియని వారికి ఓర్పుగా చెప్పే సహజ గుణం ఆయనలో ఉంది ఎవరినైనా మాటలతో కట్టిపడేసే నైజం బవ సాగరుడిది,ఒక మాటలో చెప్పాలంటే రెడ్యా నాయక్ అంటే విద్యాసాగర్.... విద్య సాగర్ అంటే రెడ్యానాయక్ ఆస్థాయి ఇమేజ్ తెచ్చుకున్న మనసున్న మారాజు నిజంగా డోర్నకల్ బ్రాండ్ అంబాసిడర్ గా గుర్తింపునిచ్చింది సోమవారం ఆయన జన్మదిన సందర్భంగా మాజీ మంత్రి రెడ్యా నాయక్ ఆశీస్సులు తీసుకున్నారు. బిఆర్ఎస్ నాయకులు విద్యాసాగర్ కు ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించి బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో, పిఎసిఎస్ చైర్మన్ చేరెడ్డి భిక్షం రెడ్డి, రాయల వెంకటేశ్వరావు, మాజీ సర్పంచ్ ఆంగోత్ మోహన్, బోయినపల్లి వెంకన్న, రాయల్ నరేష్, నంజ్యాల మధుసూదన్ రావు, ఆంగోత్ రాజు, మాజీ ఎంపీటీసీ నీలా రమేష్, యూత్ అధ్యక్షుడు ఆంగోత్ హరీష్, పనసరి



విక్కి, రహీం, ఉప సర్పంచ్ శీను,వీరయ్య, గౌస్ పాషా, కోర్ని సంతోష్, తురక అనిల్, కురవి, చిన్నగూడూరు, సిరోల్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# దీపావళికి నూతన బాజీ బాబా రెడీమేడ్స్ షోరూం ప్రారంభం

-డోర్నకల్ మండల పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి: గౌస్ బాయ్

డోర్నకల్ అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి)...

డోర్నకల్ పట్టణ కేంద్రంలో బాజీ బాబా రెడీమేడ్స్ సోమవారం మూడవ మెయిన్ రోడ్ లో ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గౌస్ బాయ్ మాట్లాడుతూ పెద్ద నగరాలకు ధీటుగా లేటెస్ట్ డిజైన్ లో అందరికీ అందుబాటులో ఉండేలా ఈ యొక్క షాప్ ని తీర్చిదిద్దినట్టు పేర్కొన్నారు. సరికొత్త నూతన వస్త్ర ప్రపంచంలో వెలుగొందుతూ నేడు డోర్నకల్ ,పరిసర ప్రాంత ప్రజలకు అందుబాటులోకి రావడం ఆనందంగా ఉందన్నారు. మహిళలకు కావలసిన చీర, జాకెట్లు, డ్రెస్,మెటీరియల్స్, టాప్స్, నైటీస్, గాగ్రాస్, లెగ్గిన్స్, యువకులకు షార్ట్స్, టీషర్ట్స్, జీన్స్ లు, అతి తక్కువ ధరలకే బాజీ బాబా షో రూమ్ లో లభించునని వారు చెప్పారు. నాణ్యతకు మన్నికకు బాజీబాబా అని, వస్త్ర కుటుంబంలో



వినియోగదారులకు సరసమైన ధరలలో అందుబాటులో ఉంటాయని వినియోగదారుల అభిమానాన్ని చూరగొంటుందననే నమ్మకం బాజీబాబా కల్పిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని గౌస్ బాయ్ కోరారు. ఈ కార్యక్రమంలో సుల్తాన్ మోల్ సాబ్, ఆలీముద్దీన్ సాబ్, యం,డి సలీం పాషా

# ఎర్రబెల్లి దయాకర్ రావు అనుభవం అంత లేదు నీ వయస్సు

-దమ్ముంటే నా మీద సర్పంచ్ గా పోటీ చెయ్యి

-మండల బిఆర్ఎస్ యూత్ నాయకులు హనుమంతరావు

-బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కర్ణాకర్ రెడ్డి

పాలకుర్తి అక్టోబర్ 28( ప్రజా జ్యోతి )



పాలకుర్తి మేజర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ గా గెలిచి పదవిని అనుభవించి, కోట్ల రూపాయలు సంపాదించి సర్పంచ్ గా టికెట్ ఇచ్చి గెలిపించి, నీకు రాజకీయ జీవితాన్నిచ్చిన తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పై అలుచిత విమర్శలు చేసిన వీరమనేని యాకాంతరావు రాజకీయ సన్యాసని మండల యూత్ నాయకులు వీరమనేని హనుమంతరావు, పట్టణ అధ్యక్షులు కడుదల కర్ణాకర్ రెడ్డి విమర్శించారు మండల కేంద్రంలోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ దయాకర్ రావు సతీమణి ఎర్రబెల్లి ఉషమ్మను తల్లి తల్లి అని తల్లిపాలు తాగి రొమ్ము గుద్దిన నీచుడు వని పట్టణంలో ఏనాడు కూడా వార్డు మెంబర్ గా కూడా గెలవని నీకు సర్పంచ్ గా అవకాశమిచ్చి గెలిపించిన దయాకర్ రావును విమర్శించడం నీకు తగదని అన్నారు. మండల కేంద్రాన్ని అభివృద్ధితో రూపురేఖలు మార్చిన దయాకర్ రావు పైన చిల్లర మాటలు మాట్లాడితే ఊరుకునేది లేదని తెలిపారు.శ్రీను నాయక్ మృతికి కారణం నీవే అని తెలిసి గిరిజనులు ధర్నాకు పిలుపునిస్తే ఆ కుటుంబానికి నాలుగు లక్షల రూపాయలు ఇస్తానని చెప్పి ధర్నకు రాకుండా చేయాలని చూసింది అది నిజం కాదా అన్నారు. ఎన్నారై ఝాన్సీ రెడ్డి, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ని విమర్శించిన నీవు వారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరి దయాకర్ రావును విమర్శిస్తున్నావని తెలిపారు. సర్పంచిగా నీవు చేసిన రికార్డులను త్వరలో బయటపెడతామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్, కార్యదర్శిమాచర్ల ఎల్లయ్య బొబ్బల అశోక్ రెడ్డి,పాము శ్రీనివాస్ధారావత్ యాకూబ్ నాయక్ గుగ్గిళ్ల యాకయ్య, కటారి పాపారావు బెల్లీ యుగేందర్ ఎడవల్లి కృష్ణ,కత్తి సైదులు,ఎండి అబ్బాసాల వీరమనేని తిమ్మారావు కారుపోతుల కుమార్ ఎండి రాజ్ మహమ్మద్ కోలా లక్ష్మీనారాయణ, నీరటి సోమయ్యపాల్గొన్నారు.